ఆదర్శప్రాయుడు సంజీవయ్య

విశాలాంధ్ర-వేంపల్లె: స్వాతంత్ర్య సమరయోదుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు స్వర్గీయ దామోదరం సంజీవయ్య ఆదర్శపాయుడని కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి కొనియాడారు. వేంపల్లె కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మంగళవారం సంజీవయ్య 102వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా సంజీవయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంజీవయ్య అసలు సిసలు కాంగ్రెస్ వాది అన్నారు. కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షులుగా పార్టీ పురోభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. సంజీవయ్య గొప్ప పరిపాలనాధ్యక్షుడని, నెహ్రూ, శాస్త్రి, ఇందిరాగాంధీ మంత్రి మండలి కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. రాజాజి, ప్రకాశం, బెజవాడ గోపాల్‌రెడ్డి, నీలం సంజీవరెడ్డి మంత్రి మండలిలో రాష్ట్ర మంత్రిగా పనిచేశారన్నారు. 38సంవత్సరాల పిన్నవయసులోనే ముఖ్య మంత్రిగా సంజీవయ్య సేవలందించారన్నారు. కాంగ్రెస్ దళిత పక్షపాతి, 63 సంవత్సరాల క్రితమే దళితుడైన సంజీవయ్యను ముఖ్యమంత్రిని చేయడమే కాకుండా రెండుసార్లు జాతీయ అధ్యక్షులుగా నియమించారన్నారు. విద్య, ఉద్యోగాల విషయంలో దళితులకు రిజర్వేషన్లు కల్పించిన ఏకైకపార్టీ కాంగ్రెస్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించింది కూడా కాంగ్రెస్‌పార్టీనే అన్నారు.స్వర్గీయ సంజీవయ్య స్ఫూర్తితో కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలని ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్య, ధ్రువ కుమార్‌రెడ్డి, రామకృష్ణ, చెన్నకేశవ, ఉత్తన్న, శివ, బద్రి, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో చేపట్టబోయే ఉచిత డ్రైవింగ్ శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని చైతన్య మహిళా మండలి అధ్యక్షురాలు రామాంజనమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన అభయ ఫౌండేషన్ సహకారంతో వేంపల్లెలోని నిరుద్యోగ యువతి, యువకులకు చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. యవతి, యువకులకు 20 రోజుల పాటు డ్రైవింగ్ తో పాటు 10 రోజులు డ్రైవింగ్‌కు సంబంధించిన క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెప్పారు. వేంపల్లెలోని బిఎస్ఆర్ డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. శిక్షణ ఇచ్చిన తర్వాత ఎల్ఎల్ఆర్ లైసెన్స్, సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. కాబట్టి ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు 19 తేది లోగా 4 ఫోటోలు,10వ తరగతి లేక ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ అయిన సర్టిఫికెట్లుతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకొని ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8886767141, 9703098181 ఫోన్ నెంబర్లుకు సంప్రదించాలని విజ్ఞప్తిచేశారు.

నగర అభివృద్ధిపై సవాల్ స్వీకరణకు సిద్దం : టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంపీ సురేష్ మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా అనుచరులు కడప నగర అభివృద్ధిపై చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నా మన్నారు. మీడియా సమక్షంలో గురువారం 16వ తేదీ ఉదయం 10.30కు ఏడు రోడ్ల వద్ద చర్చించడానికి సిద్ధమన్నారు. అభివృద్ధి చేయడం చేతకాక వాస్తవాలను మాట్లాడిన పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కడప అభివృద్ధిపై సవాల్ స్వీకరణకు డిప్యూటీ సీఎం అంజాద్ బాషా వస్తే మా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి రావడానికి సిద్ధమన్నారు. లేని పక్షంలో మీ నాయకులు వస్తే మా నాయకులము చర్చకు రెడీ అన్నా రు. మీ దృష్టిలో అభివృద్ధి అంటే ఇల్లు కూల్చడం, స్థలాలు కబ్జ, దౌర్జన్యా లు చేయడం, తప్పుడు కేసులు బనాయించడం, ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టడం అన్నారు. విమర్శలు మాని చిత్తశుద్ధి ఉంటే కడప నగర అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గొడుగునూరు రాజశేఖర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి జియాఉద్దీన్, నగర ఎస్టీ సెల్ అధ్యక్షుడు భాస్కర్, మహమ్మద్, నయాబ్ టిడిపి నేతలు పాల్గొన్నారు.

మా కుటుంబాలను ఆదుకోండి

విశాలాంధ్ర-పులివెందుల: చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగించాలంటే ఎంతో కష్టంగా ఉందని, అందుకు మా కుటుంబాలను ఆదుకోవాలని రక్తనిధి, రక్తనిల్వల కేంద్రాం ఐక్యపోరాట సమితి అధ్యక్షుడు రాజు కోరారు. రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ బుధవారం పులివెందులకు విచ్చేస్తున్న నేపధ్యంతో తమకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రు లలో గత 17 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా 11 రక్తనిధులు, 51 రక్తనిల్వ కేంద్రాలలో ల్యాబ్ టెక్నీషియన్‌లు, స్టాఫ్ నర్స్ లు 21,500, హెల్పర్ లు 15వేల రూపాయలతో దాదాపు 230 మంది కుటుంబాలు కష్టమైన జీవనం సాగిస్తున్నామన్నారు. ఈ మధ్య కాలంలో కొత్తగా విధుల్లోకి చేరిన ల్యాబ్ టెక్నీషియన్‌లకు 32 వేలు, స్టాఫ్ నర్స్ లు 38,500 రూపాయలు తీసుకొంటూ ఉన్నారు, ఈ వేతన వ్యత్యాసం గమనించి...జి ఓ ఎం ఎస్ నం 60 ప్రకారం మమ్మల్ని కాంట్రాక్టు పద్దతిలోకి తీసుకుని మమ్మల్ని, మా కుటుంబాలను ఆదుకోవాలని కోరుకుంటూ వైయస్ఆర్ ఏపీకాస్ రక్తనిధి, రక్తనిల్వ కేంద్రాల ఉద్యోగుల ఐక్య పోరాట సమితి అధ్యక్షులు మొమ్మెల రాజు మంగళవారం కోరారు. ఆ మేరకు సీఎం జగన్ స్పందిస్తారని ఆయన ఆశాభావం వక్తంచేశారు.

22వ వార్డులో సమస్యలను తెలుసుకున్న వైస్‌చైర్మెన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని 22వ వార్డులోని సమస్యలను మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి నేరుగా అడిగి తెలుసుకున్నారు. 22వ వార్డులో వైకాపా ఇంచార్జ్ హిదాయత్ మరియు ఆ వార్డు ప్రజలు ఎన్నో ఏళ్లుగా కాలువకు సంబంధించిన కల్వర్టు సమస్య ఉందని, మురికినీరు బయటికి వచ్చి దుర్గంధంతో ఉందని తెలిపారు. ఈ సమస్యలపై వెంటనే స్పందించిన వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. వార్డులోని ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ పనులను ప్రత్యేక శ్రద్ధ పెడతామని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వద్ల దాదాపీర్, 11వ వార్డు ఇంచార్జ్ కశిరెడ్డి మహేశ్వర్ రెడ్డితో పాటు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సౌలభ్యం కోసమే టూరిజం పోలీసుస్టేషన్: ఎస్పీ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దక్షిణ భారతదేశంలోనే అత్యం త అద్భు తమైన కట్టడాల్లో ఒక్కటైన ఒంటి మిట్ట కోదండ రామాలయానికి పర్యా టకులు, భక్తులు, ప్రయాణీకు లు ఎక్కువగా వస్తున్నారని వారికి సూచ నలు, సలహాలతో పాటు రక్షణ ఇచ్చేం దుకు టూరిజం పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు కడప జిల్లా ఎస్పీ అన్బురాజన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని కోదండరామాలయం వెనుక భాగాన ఏపీ టూరిజం పోలీసుస్టేషన్‌ను ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం మహిళల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దిశ పోలీసుస్టేషన్‌లు దిశ యాప్ ద్వారా మహిళలకు రక్షణ కవచం లాంటి దన్నారు. అలాగే టూరిజం పోలీసుస్టేషన్ ద్వారా మహిళలకు సౌలభ్యంగా ఉండేందుకు బాగుంటుందన్నారు. పర్యాటక ప్రాంతాలు, టూరిజం ప్రాంతాల్లో చిల్లర దొంగతనాలకు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతుంటారని అలాంటి వారి ఆటలు సాగకుండా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 20 టూరిజం పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేసిందని ఇది పర్యాటకులకు, భక్తులకు, ప్రయాణీకులకు మంచి మేలు చేకూరుతుందన్నారు. ముఖ్యంగా ఒంటిమిట్ట మండల కేంద్రంలో రామాలయానికి అతి సమీపంలో ఈ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయడం శుభ సూచికమని రామాలయం చుట్టూ కూడా కొంత భద్రత ఏర్పడుతుందని తద్వారా చిల్లర దొంగతనాలు, అల్లర్లు తగ్గుతా యన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యునికేషన్ ఎస్పీ రాజశ్రీ, కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తమ రాజు, ఒంటిమిట్ట ఎస్ఐ మధు సూదన్ రావు, ఏఎస్ఐ, సుబ్బయ్య, నారాయణ, శ్రీనివాసులు, వెంకటేష్, రెడ్డి, హెూంగార్డులు బలరాం, రాజా పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంచే నూతన బైక్ హీరో జూమ్ 110 సిసి లాంచింగ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా హీరో జూమ్ 110 సిసి నూతన బైక్ లాంచింగ్. వావ్ హీరో అల్మాస్ పేట బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో బైక్ లాంచ్ చేసిన ఏపీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజీల చైర్మన్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రముఖ డెంటల్ డాక్టర్ తిరుమలరావు, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల కేరింతల మధ్య మంగళవారం బైక్ లాంచింగ్ చేయడం జరిగిందన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం అంజాద్‌భాష మాట్లాడుతూ నూతన హంగులతో విడుదల చేసిన హీరో జూమ్ 110 సిసి బైక్‌ను యువత ఇలాంటి నూతన టెక్నాలజీ బైక్ కొనుగోలు చేసి ఉత్సాహంగా సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. అనంతరం నూతన హీరో జూమ్ 110 సిసి బైక్ ను టెస్ట్ రైడ్ చేసి విద్యార్థిని, విద్యార్థులతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేఎస్ఆర్ఎమ్ ప్రిన్సిపాల్ వి ఎస్ఎస్ మూర్తి ఫిజికల్ డైరెక్టర్ వంశీ నాయక్ వావ్ హీరో జనరల్ మేనేజర్ ఫ్రాన్సిస్, వావ్ హీరో సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు..!

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రస్తుత రబీ సీజన్‌లో రైతాంగం పండించిన బుడ్డశనగను రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా ఎన్నడు కొనుగోలు చేస్తుందోనని కర్షకులు ఎదురుచూస్తున్నారు. మండల వ్యాప్తంగా 13400 ఎకరాల్లో బుడ్డశనగ పంట సాగైంది. ఈ ఏడాది ప్రకృతి కనికరించడంతో ఓ మేర దిగుబడులు రైతులకు దక్కాయి. దాదాపు పొలాల్లోని పంట నూర్పిళ్లు కూడా పూర్తయ్యాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా బుడ్డశనగ రూ.5335తో కొనుగోలు చేయడం జరుగుతుందని ప్రకటించడం జరిగింది. బహిరంగ మార్కెట్‌లో క్వింటా రూ.4500లుగా ఉండడంతో మార్క్‌ఫెడ్‌కు తమ దిగుబడులను విక్రయించేందుకు రైతులు ఎదురు చూస్తున్నా రు. ఈ నేపథ్యంలో హనుమనగుత్తి గ్రామానికి చెందిన శనగ రైతులు దుద్యాల వెంకటచంద్రమోహన్‌రెడ్డి (బాబురెడ్డి)తో పాటు పలువురు మాట్లాడుతూ పండిన దిగుబడులను కలాల్లో ఉంచుకొని కాపలా కాస్తున్నామని ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి శనగలను స్వీకరించాలని కోరారు. ఆలస్యమైతే వీటిని గోడౌన్‌కు తరలించాల్సి ఉంటుందని వారు గుర్తు చేశారు. తద్వారా ఆర్థికంగా రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు.

వివేకా హత్యకేసులో సూత్రదారులకు ప్రభుత్వం రక్షణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి విఎస్ అమీర్ బాబు చేతుల మీదుగా జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత బాబాయి మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే వైయస్ వివేకానంద రెడ్డిని అతి కూరాతి క్రూరంగా హత్య కావించబడితే ఇంతవరకు ఆ హత్యకు సూత్రధారులైనటువంటి వారు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా అలాంటి వారికి శిక్ష పడకపోతే ఈ రాష్ట్రంలో నరహంతకులు విచ్చలవిడిగా రెచ్చిపోయి ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ ఉండదని అలాంటి వారిని సిబిఐ కోర్టులో నిలబెట్టాలని అప్పుడే వివేకానంద రెడ్డి ఆత్మకు శాంతి చేకూరుతుందని ఆయన గుండెపోటు కాదు గోడ్డలి పోటుతో చనిపోయారని ప్రజలందరికీ తెలిసేలా జగన్ ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని అలాంటి వారిని ప్రజా కోర్టులో నిందితులుగ బయటపెట్టాలని ఈ వైసిపి ప్రభుత్వం చర్యలు తీసికోవాలని అమీర్ బాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయ కుమార్, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సిఎస్ నాసర్ ఆలీ, పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి ఎస్ రెహమాన్, తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, పార్లమెంట్ బీసీ సెల్ నాయకుడు బుర్రి రెడ్డయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం: వైసీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టీడీపీ నేతల వ్యాఖ్యల పై తీవ్ర స్థాయిలో మండిపడ్డ సాంఘిక సంక్షేమ శాఖ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్. టీడీపీ నేతల సవాల్‌ను స్వీకరిస్తూ 16 వ తేదీనే కాదు ఎప్పుడైనా చర్చకు సిద్ధమేనన్నారు. కడప ఎమ్మెల్యే, రాష్ట్ర డిప్యూటీ సీఎం అంజాద్ బాషా పై ఆరోపణలు చేయడం విడ్డూరమన్నారు. టీడీపీ నేతలు స్థాయికి తగ్గట్టు ప్రవర్తించి ఆరోపణలు చేస్తే బాగుంటుందన్నారు. టీడీపీలో స్థాయి లేని నేతల సవాల్‌కు స్పందించాలి అని కాదు, ప్రజలకు తెలియాలి అని స్పందిస్తున్నామన్నారు. క్యాడర్ లేని టీడీపిలో స్థాయి లేని చెత్త వ్యక్తి ఎంపీ సురేష్ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ఎంగిలి మెతుకులు, మోచేతి నీళ్లు తాగిన వ్యక్తి వైఎస్సార్ కాంగ్రెస్ పై మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. అభివృద్ధి పై టీడీపీ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. బుగ్గవంక పరివాహక ప్రాంతాల్లో వరదలు వచ్చిన సమయంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారు. కనీసం సైడ్ వాల్ నిర్మాణం కూడా చేపట్టలేదు. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బుగ్గవంక పరివాహక ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా వాల్ నిర్మించారన్నారు. జగనన్న ప్రభుత్వం కడప కు చేసిన అభివృద్ధి పై తాము ఎప్పుడు చర్చ కు సిద్ధమే. ఇప్పటికే రాష్ట్రంలో ,జిల్లాలో టీడీపీ కనుమరుగు అయింది. డిప్యూటీ సీఎం అంజద్ బాషా పై సవాల్ విసిరే స్థాయి సురేష్ కి లేదు. టీడీపీ నేతల సవాల్ కు వైఎస్సార్ కాంగ్రెస్ లోని చిన్న స్థాయి క్యాడర్ చాలు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సి సెల్ నాయకులు త్యాగరాజు, వినోద్ కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సంపత్. 1 వడివిజన్ కార్పొరేటర్ చెన్నయ్య, 14వ డివిజన్ కార్పొరేటర్ బాబు, 5 వ డివిజన్ ఇంచార్జ్ బండి ప్రసాద్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

తమిళ కూలీలు అరెస్ట్

నాలుగు ఎర్రచనం దుంగలు - ఒక కారు స్వాధీనం

విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీధర్

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె తమిళ కూలీలతో పాటు నాలుగు ఎర్రచందనం దుంగలు ఒక కారు స్వాధీనపరచుకున్నట్లు డి.ఎస్.పి శ్రీధర్, రాయచోటి రూరల్ లింగప్ప ఎస్సై రామకృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సుండుపల్లె సమీపంలోని బైరాగుట్ట వద్ద ఎస్సై రామకృష్ణ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా తమిళనాడు రాష్ట్రం వివిధ జిల్లాలకు చెందిన ఎనిమిది మంది ఎర్రచందనం కూలీలు శేషాచల అటవీ ప్రాంతంలో అక్రమంగా ఎర్రచందనం చెట్లను నరికి నాలుగు దుంగలను వారి కారులో రవాణా చేసుకొని వస్తుండగా వాహనం ఆపేందుకు ప్రయత్నించగ వారు వాహనం ఆపకుండా తమ ఎస్సై సిబ్బందిని కారుతో గుద్ది పారిపోయారని ఎస్సై పోలీస్ సిబ్బంది తీవ్ర ప్రయత్నాలు చేసి వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. కారుతో పాటు తమిళనాడు రాష్ట్రం వివిధ జిల్లాలకు చెందిన కార్తీక్, తిరుమలై, ఉలుమలై. కృష్ణమూర్తి, కార్తీక్, సేలమ్, దేవరాజ్ విష్ణు, దేవరాజ్ యుగాన్ అని తమిళ కూలీలతో పాటు 4.దుంగలను మూడు గొడ్డళ్లు స్వాధీన పరుచుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై సమాచారం అందించాలని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్య శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని ఆదర్శ కాలనీ 22వ వార్డులో ఉన్న 24వ సచివాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ హిదాయ తుల్లా చేతులమీదుగా సచివాలయ సిబ్బంది ప్రజారోగ్యశాఖ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా హిదాయతుల్ల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన ఈ క్యాలెంబర్‌లో ప్రజా ఆరోగ్యశాఖ విశయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పేర్కొనడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరు ప్రజలకు సంతృప్తికరంగా ఉందన్నారు. జాతీయ పట్టణ ఆరోగ్య మిషన్ ద్వారా అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను వివరించారు.

నేడు గండికోట ప్రాజెక్టుకు సీపీఐ బృందం

విశాలాంధ్ర-కొండాపురం: ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా నేడు బుధవారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వర్ రావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.ఓబులేసు, జీ.ఈశ్వరయ్య, జగదీష్, రామచం ద్రయ్య, అక్కినేని వనజ, జంగాల అజయ్‌కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, జిల్లా రైతుసంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.ఈశ్వరయ్యలు పాల్గొంటారని సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చాంద్‌బాష, ఏఐటీ యూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, రైతుసంఘం ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి శ్రీకాంత్‌పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గండికోట ప్రాజెక్ట్ పరిశీలన తరువాత సీపీఐ ఆధ్వర్యంలో ముంపు వాసుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్తారని వారు పేర్కొన్నారు. ఈ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కాగితాల పెంటలోని సీకే కళ్యాణ మండపంలో రాయలసీమ ట్రేడ్ యూనియన్స్ జిల్లా ద్వితీయ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు రోడ్ సైడ్ వ్యాపారస్తులు ఆటో కార్మికులు విద్యుత్ హమాలి శ్రామిక మహిళ మున్సిపల్ కార్మికులు ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో రాకముందు అనేక హామీలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక రకాల ఆంక్షలు విధిస్తూ కార్మికులకు అనేక రకాల సమస్యల సుడిగుండంలో దించారని పని గంటలను పెంచారని సచివాలయాల పేరుతో మున్సిపల్ కార్మికులను పని భారం పెంచారని ఆటో కార్మికులకు ఒక చేత్తో పదివేలు ఇస్తూ రెండో చేత్తో 20,000 గుంజుతున్నారని టాక్స్‌ల రూపంలో అనేక రూపాలలో కార్మికుల నెత్తురు ఈ ప్రభుత్వం తాగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటిపై కొత్తగా ఏర్పాటు అయ్యే రాయలసీమ ట్రేడ్ యూనియన్ కార్మికుల పక్షాన నిలబడి వారికి రావాల్సిన వాటాను సాధించుకోవడం కోసం పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభకు అధ్యక్షత వహించిన రాయలసీమ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు సిద్ధరామయ్య మాట్లాడుతూ ఈ ప్రభుత్వాలు కార్మికులకు మోసం చేసే అధికారంలోకి వచ్చారని మద్యం మత్తులో కార్మికులకు బానిసలు చేసే విధంగా మద్యపానాన్ని నిషేధిస్తానని చెప్పి మద్యపాన రాష్ట్రముగా తయారు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కార్మికుల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి భవన నిర్మాణ కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పి నేడు సంక్షేమ బోర్డులో ఒక్క పైసా లేకుండా మింగేసిన మహానుభావుడు మన ముఖ్యమంత్రి అని ఆయన అన్నారు ఈ మహాసభలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు భవన నిర్మాణ కార్మికులు మున్సిపల్ కార్మికులు ఫుట్ పాత్ తోపుడు బండ్లు హమాలీ కార్మికులు రిమ్స్ వర్కర్స్ శ్రామిక మహిళలు తదితర సంఘాల నుండి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తి,జిల్లా కార్యదర్శి శేఖర్ నగర కార్యదర్శి మక్బూల్ బాషా, కార్యదర్శివర్గ సభ్యులు తస్లీమ్ ఖాసిం, బాల చెన్నయ్య, ఆర్టీయూ మార్కెట్ యార్డ్ నాయకులు గంగన్న, పెంచలయ్య, నాగన్న, ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ అజయ్, ధనుంజయ, జయశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు బి.మఠంకు సీపీఐ బృందం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలో ఉన్న బ్రహ్మంసాగర్ రిజర్వాయర్‌ను జరిగిన పనులను పరిశీలించేందుకు రాష్ట్ర సీపీఐ కమిటి బృందం రాజోలి ప్రాజెక్టు, సల్లబసాయిపల్లె ప్రాజెక్టులను పరిశీలన చేయుటకు నేడు రావడం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర పేర్కొన్నారు. వారు రెండు రోజుల పాటు కడప జిల్లాలో పర్యటిస్తూ ప్రాజెక్టులో జరిగిన పనులను పరిశీలన కొరకు, సీపీఐ రాష్ట్ర కమిటి పిలుపుమేరకు అన్ని జిల్లాలలోని ప్రాజెక్టులను పరిశీలన చేయడం జరుగుతుందని అన్నారు. బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని స్థానిక బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ పనులను పరిశీలన చేసేందుకు సీపీఐ రాష్ట్ర కమిటి బృందం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయకార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, ఓబులేసు, ఈశ్వరయ్య, అక్కినేని వనజా, జంగా అజయ్‌కుమార్, రామచంద్రయ్యతో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు ప్రాజెక్టును పరిశీలించి రాయలసీమకు జరిగిన అన్యాయం, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రాజెక్టులను పట్టించుకోని ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర పేర్కొన్నారు.

దామోదరం సంజీవయ్య గొప్ప దార్శనికుడు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తొలి దళిత ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం ఎంతో కృషి చేశారని, అతి చిన్న వయసులోనే ముఖ్యమంత్రిగా సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని, ఆరు లక్షల ఎకరాల బంజరు భూమిని నిరుపేదలకు పంచారని, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన, కాపులను బీసీలుగా గుర్తించారని, కార్మికులకు బోనస్ ఏర్పాటు చేశారని, వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేయించే కార్యక్రమం అమలు చేశారని, ఆరోగ్య మంత్రిగా, వాణిజ్య మంత్రిగా, కార్మిక మంత్రిగా ఇలా ఏ పదవిలో ఉన్న ఆ పదవికి వన్నెతెచ్చారన్నారు. సంజీవయ్య ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బండి జకరయ్య, సత్తార్, మల్లెం విజయభాస్కర్, తిరుమలేష్, గొర్ల శ్రీనివాసులు, శ్యామలా దేవి, చెప్పలి పుల్లయ్య, ప్రసాద్ గౌడ్, కనతల ప్రసాద్, లోకేశ్వరి, వెంకట లక్ష్మమ్మ, రత్నం, పాల్గొన్నారు.

అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ద్రావిడ సురేష్ ఎన్నిక

విశాలాంధ్ర-కడప రూరల్ :అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ద్రావిడ సురేష్ (వి గంగా సురేష్)ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర 19వ మహాసభలు గుంటూరు జిల్లా తెనాలిలో ఈనెల 11, 12 తేదీలలో నిర్వహించారు. మహాసభలలో దేశంలో ఉన్న సాంఘిక ,రాజకీయ ఆర్థిక విపత్కర పరిస్థితుల పైన చర్చించారు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు ఏవి లేకుండా చేస్తూ ఆర్థిక, సహజ వనరులు అన్నీ కార్పొరేట్ చేతుల్లో పెడుతుందని ప్రైవేటీకరణ ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. రచయితలు కళాకారులు పైన జరుగుతున్న దాడులను తీవ్రంగా నిరసించారు ఇలాంటి సమయంలో కలాలకు మరింత పదును పెట్టాలన్నారు. మానవ హక్కులు పౌర హక్కులకోసం నిరంతరం పోరాడుతూనే ఉండాలన్నారు తెలుగు భాష పరిరక్షణ కోసం తోపాటు పలు అంశాలపై చర్చ నిర్వహించారు. అభ్యుదయ రచయితల సంఘం హేతువాద శాస్త్రీయ దృక్పథంతో సాంఘిక ఆర్థిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం ప్రపంచ శాంతి, పర్యావరణ పరిరక్షణ,సుస్థిరాభివృద్ధి కోసం కోసం కృషి చేస్తుందన్నారు. దేశం అభివృద్ధి చెందడం అంటే పెద్ద పెద్ద అద్దాల భవనాలు ప్రపంచ కుబేరుల్లో ఒకరు ఇద్దరు ఉండడం కాదని దేశంలో ఒకరు కూడా పేదరికంలో మగ్గకుండా ఉండటమే నిజమైన అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశమనీ తెలిపారు. నాకు ఇచ్చిన బాధ్యతలను అభ్యుదయ రచయితల సంఘం ఆశయాలు లక్ష్యాలు కోసం కృషి చేస్తానని తెలిపారు.

వైసీపీ ప్రభుత్వం హయాంలో కనపడిందల్లా కబ్జా అఖిలపక్ష నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసీపీ ప్రభుత్వంలో అదే పనిగా కబ్జా రాయుళ్లు రెచ్చిపోతూ ఎక్కడ స్థలాలు కనబడినా గద్దల్లా తన్నుకుంటున్నారని అఖిలపక్ష నాయకులు సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అమీర్‌బాబు, సీపీఎం నాయకులు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల రామకృష్ణ హైస్కూల్ వద్ద కబ్జాకు గురవుతున్న స్థలాలను అడ్డుకునేందుకు అఖిలపక్ష నాయకులు వెళితే వారిని పోలీసులు అరెస్టు పేరుతో జమ్మల మడుగుకు తీసుకుపోవడం దారుణమన్నారు. ప్రజా సమస్యలపై ఎవరు మాట్లాడినా కేసులు పెట్టడం, బెదిరించడం వైసీపీ ప్రభుత్వంలో మామూలైందన్నారు. ఇప్పటికైనా అధిష్టానం ఇలాంటివి చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అఖిలపక్షం చేస్తుంది వారి కుటుంబ ఆస్తులను కాపాడుకునేందుకు కాదని మా బంధువుల కుటుంబ ఆస్తులను కాపాడుకునేందుకు కాదు కదా ఒక మసీదు స్థలాన్ని ఆక్రమిస్తుంటే అడ్డుకోవడం తప్పనడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘసేవకులు సలావుద్దీన్, నాసర్ అలీ, ఆర్‌సీపీ సుబ్బరాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు రెహమాన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ డే సందర్భంగా కొవ్వొత్తులు ప్రదర్శన

విశాలాంధ్ర-చిట్వేలి : జమ్మూ కాశ్మీర్ లోని పోల్వామా ముష్క రుల దాడిలో ఫిబ్రవరి 14, 2019న అమరులైన వీర జవాన్లకు మంగళవారం ఎన్ సి సి అధికారి పసుపులేటి రాజశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులచే కొవ్వొత్తులతో మౌన శాంతియుత ర్యాలీని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పాత బస్టాండ్ వరకు ఊరేగింపుగా శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరజవానులకు ఘనంగా నివాళుర్పించారు.

విశాలాంధ్ర




వైఎస్ఆర్ కడప జిల్లా

నేడు సీపీఐ ప్రాజెక్టుల పరిశీలన బృందం రాక
జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణస్థితిపై అంచనా వేసేందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ నేతృత్వంలో రాష్ట్ర బృందం ఈనెల 15న కడప జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను పరిశీలించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలియజేశారు. మంగళవారం స్థానిక తెలుగుగంగ సర్కిల్ కార్యాలయంలోని నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్ రెడ్డిని కలిసి జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం వివరాల సేకరణ అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి దయనీయంగా తయారైందని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆలోచనలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లేదని అలాంటి పరిస్థితుల్లో ప్రాజెక్టుల స్థితిగతులను పరిశీలించి అంచనా కట్టాలని సిపిఐ నేతృత్వంలో రాష్ట్ర ప్రతినిధి బృందం ఈనెల 13వ తేదీన తుంగభద్ర ప్రాజెక్టు నుండి ప్రారంభమై 15వ తేదీన కడప జిల్లాలో పర్యటించనుంది 15వ తేదీ ఉదయం 9:30 గంటలకు రాజోలి ఆనకట్ట, బ్రహ్మాసాగర్, వామికొండ, రిజర్వాయర్ (ఎన్ శివరామిరెడ్డి) జలాశయం సర్వరాయ సాగర్ నుండి వేంపల్లి చక్రాయపేట మీదుగా వెలిగల్లు ప్రాజెక్టుకు చేరుకోనుంది. ఈ పరిశీలన బృందంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో పాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. ఓబులేసు, గుజ్జుల ఈశ్వరయ్య, పి.హరినాద్ రెడ్డి, పి.రామచంద్రయ్య, జగదీష్, కేవివి ప్రసాద్ తదితరులు ఈ పరిశీలన బృందంలో రానునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కె.వెలమవారిపల్లెలో శివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని కె వెలమవారిపల్లె గ్రామంలో ఈ నెల 18వ తేదీన మహాశివరాత్రి వేడుకలను నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వెలసిన కాశీ విశ్వేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. భక్తుల జాగారం కోసం మరిన్ని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. అలాగే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు. భక్తులు ఈ వేడుకలను దర్శించుకుని శివుడి కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు.

సెమిస్టరు పరీక్షలకు అనుమతి నిరాకరణ

విశాలాంధ్ర-వేంపల్లె: వైఎస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గం వేంపల్లె మండలం ఇడుపులపాయ ట్రిబుల్ఐటీ కళాశాలలో పి2, ఈ1, ఈ2కు చెందిన విద్యార్థులు సెమిస్టరు పరీక్షలు రాసేందుకు అధికారులు అనుమతి నిరాకరించారు. హాజరుశాతం తక్కువ కారణమన్న నెపంతో విద్యార్థులను ఇళ్లకు పంపించినట్లు తెలుస్తోంది. ఈ పాటికే సుమారు 150 మంది విద్యార్థులను వారి ఇళ్లకు పంపినట్లు ట్రిపుల్ఐటీ అధ్యాపకులు తెలిపారు. పరీక్షలు రాయకుండా ఇళ్లకు వెళ్లడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఉన్నతస్థాయి అధికారులు ఈ విషయమై విద్యార్థులకు వెసులుబాటు కల్పించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

తులసిరెడ్డికి ఆహ్వానం

విశాలాంధ్ర-వేంపల్లె: కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డికి మహాశివరాత్రి వేడుకలకు ఆహ్వానం అందజేశారు. ఆ మేరకు ముద్దనూరు మండలం బొందలకుంట బసవేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్, ఏపీ నాయీ బ్రాహ్మణ సంఘం సేవా సమితి జిల్లా అధ్యక్షుడు గూడూరు రామచంద్ర, ఖాదరయ్య, మునీంద్ర, రాజేష్, నాగేష్‌లు మంగళవారం వేంపల్లె తులసిరెడ్డికి మహోత్సవం ఆహ్వాన పత్రికను అందజేశారు. తులసిరెడ్డి మాట్లాడుతూ బొందలకుంటా బసవేశ్వరస్వామి ఆలయం ప్రాచీనకాలంలో నిర్మించారన్నారు. వారి ఆహ్వానం మేరకు తప్పక శివరాత్రి ఉత్సవాలకు హాజరవుతానని ఆయన వెల్లడించారు.

క్రీడాకారులకు అఫ్జల్‌ఖాన్ అభినందన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టెంపుల్ ఆఫ్ టైక్వాండో భారత్ మాస్టర్ విజయ్ భాస్కర్ రెడ్డిగోపి నాయుడు, ఆధ్వర్యంలో తిరుపతిలోని విశ్వం హైస్కూల్లో ఈనెల 11, 12 తేదీల్లో ఓపెన్ టైక్వాండో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో కడపకు చెందిన తైక్వాండో మాస్టర్ జంషీర్ వద్ద శిక్షణ పొందిన క్రీడాకారులు పాల్గొని పథకాలు సాధించారు. ఈ సందర్భంగా మారుతినగర్‌లోని అఫ్జల్‌ఖాన్ కార్యాలయం నందు వైఎస్ఆర్సిపి కడప నియోజకవర్గ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ మెడల్ సాధించిన విద్యార్థులను ప్రశంసించి అభినందించారు. అనంతరం క్రీడాకారులకు మెడల్స్‌ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జమాల్ వల్లి, క్రీడాకారుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతగా అధికారులు విధులు నిర్వహించాలని బద్వేల్ ఆర్డీఓ వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు పోలింగ్ కేంద్రాలను, రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు పట్టభద్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాధ్యతగా తీసుకోవాలని, ఎన్నికల కోడ్ అమలు పెట్టుకొని మన ఉద్యోగ వృత్తిలో అందరు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈసీ ఆదేశాల మేరకు నిభంధనల మేరకు గత ఎన్నికల మాదిరి పూర్తి ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. మఠం తహసీల్దార్ కిశోర్‌కుమార్ రెడ్డి, ఎంపీడీఓ వెంగ మునిరెడ్డి కలిసి పాఠశాలను సందర్శించారు. వసతులపై అడిగి తెలుసుకున్నారు. విశాలమైన రూములు ఉండటంతో ఆయన వారిని అభినందించారు. వీరివెంట ఇంచార్జ్ ఇన్స్‌పెక్టర్, వీఆర్వో కాళేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్‌రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ

విశాలాంధ్ర - లింగాల : ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల నిర్వహణకోసం ఉపయోగించే పోలింగ్ కేంద్రాలను ఆర్డిఓ వెంకటేశ్వర్లు పరిశీలించారు. లింగాల ఉన్నతపాఠశాలలోని భవనాలను మంగళవారం ఆయన సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మార్చి నెలలో జరగబోయే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల నిర్వహణకోసం మౌలికవసతుల ఏర్పాట్లగురించి పాఠశాలను పరిశీలించడం జరిగిందన్నారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ శేషారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు

రోబోల విప్లవానికి నాంది పలకాలి: కలెక్టర్

విశాలాంధ్ర-పులివెందుల: సాంకేతిక పరిజ్ఞానంలో మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో రాబోవు కాలానికి రోబోల విప్లవానికి నాంది పలకాలని కలెక్టరు విజయరామరాజు పిలుపునిచ్చారు. స్థానిక అహోబిలాపురం ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ముగింపు సందర్భంగా మంగళవారం వీరారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ లేనిదే ప్రపంచమే లేదని, మన జీవన విధానంలో సైన్స్ ఓ ముఖ్య భాగమన్నారు. ఒకప్పటి అనాగరికత నుంచి... నేటి నాగరికత కొరకు అన్ని రంగాలలో అందరం అభివృద్ధి చెందామంటే అందుకు సైన్సు మూలమని పేర్కొన్నారు. దిన, దినానికి సైన్స్ ఫెయిర్‌లో మార్పులు రావాలని, భవిష్యత్తులో జరగబోయే సైన్స్ ఫేర్‌కు నేను రావాలి అంటే, నూతన సాంకేతిక విధానంతో మీరందరూ టెక్నాలజీ వైపు పయనించాలని, ముఖ్యంగా రోబోల విప్లవం రావాలని ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విద్యా రంగం పట్ల ఎన్నడూ లేని విధంగా నాడు - నేడు ద్వారా అధిక మొత్తంలో నిధులు కేటాయించి అత్యున్నత ప్రమాణాలతో పాఠశాలల భవన సముదాయాలను నిర్మించి విద్యార్థుల శ్రేయస్సు కోసం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారన్నారు. విద్యార్థులు కూడా చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను చూసి వారిని అనేక ప్రశ్నల ద్వారా ఆ నమూనాకు సంబంధించిన సమాధానాలను రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజ్ మాట్లాడుతూ, నేను ఊహించిన, ఆశించిన దానికంటే అద్భుతంగా సైన్స్ ఫెయిర్ జరగడం నాకెంతో సంతృప్తినిచ్చిందన్నారు. సర్వ శిక్ష అభియాన్ అధికారి అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఆటలు, పాటలు, మాటల ద్వారా వారిలోని సృజనాత్మకతను వెలికి తీయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈనాటి ఈ సైన్స్ ఫెయిర్ ఆంధ్రావనికే తలమానికంగా నిలిచిందని, భవిష్యత్తులో ఏ ప్రాంతంలో సైన్స్ ఫెయిర్ నిర్వహించిన దీన్ని స్ఫూర్తిగా తీసుకుంటారని, అందుకు కృషి చేసిన అన్ని కమిటీలను ఆయన అభినందించారు. జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇది నా విజయం కాదని, మండల విద్యాశాఖ అధికారి వీరారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజ్, సర్వ శిక్ష అభియాన్ అధికారం ప్రభాకర్ రెడ్డి లతోపాటు ఇక్కడ నియమించిన అన్ని కమిటీల సమర్థతతోనే సంపూర్ణ విజయం సిద్ధించిందన్నారు. అనంతరం కలెక్టరు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్ విభాగంలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బలపనూరుకు చెందిన హరి జోష్మిత, హెల్త్ అండ్ క్లీన్లీనెస్ విభాగంలో ప్రథమ స్థానం కడప బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ గైబుసావల్లి, సాఫ్ట్వేర్ అండ్ యాప్స్ విభాగంలో ప్రథమ స్థానం వనిపెంటకు చెందిన జి కావ్యచ ఎన్విరాన్మెంట్ అండ్ క్లైమేట్ చేంజెస్ విభాగంలో ప్రథమ బహుమతి మహదేవపల్లి డి మంజు, మ్యాథమెటికల్ మోడలింగ్ విభాగంలో ప్రథమ స్థానం వేముల జెడ్పీ పాఠశాలకు చెందిన ఎస్ మహమ్మద్ యాసిన్‌లకు బహుమతులను ప్రదారం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ రాజగోపాల్ రెడ్డి, ఆర్డీవో, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్రహణ మొర్రి ఆపరేషన్లు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్ర దంపతుల ఆధ్వర్యంలో హైదరాబాదు పట్టణంలోని ఎల్బీనగర్ సమీపంలో గల జీఎస్ఆర్ హాస్పిటల్ నందు 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఉచిత గ్రహణ మొర్రి ఆపరేషన్లు జరుగుచున్నవి. ఈ క్యాంపునకు 33 మంది గ్రహణ మొర్రి బాధిత చిన్నారులు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి రావడం జరిగింది. వీరందరికీ 13వ తేదీ స్క్రీనింగ్ టెస్టు నిర్వహించి ఆపరేషన్లు చేస్తున్నారు. ఈ క్యాంపునకు వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు డాక్టర్. గీతా సలహాలు సూచనలు ఇచ్చారు. ఆపరేషన్ అనంతరం పిల్లలను 15 రోజులపాటు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా 2000 మంది గ్రహణమొర్రి బాధిత చిన్నారులకు ఆపరేషన్లు చేయించామన్నారు. ఇలాంటి చిన్నారులను ఎక్కడైనా చూసినట్లయితే క్రింది నెంబరుకు తెలుప మనవి. ఎం. ప్రభాకర్ రావు సెల్. నెంబర్. 8333097172 ఈ కార్యక్రమానికి హాజరైన చిన్నారుల తల్లిదండ్రులు టామ్ చిత్ర, డాక్టర్. గీతాకి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వాలకు పట్టని స్వచ్ఛభారత్ కార్మికుల ఆకలి బాధలు: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : స్వచ్ఛభారత్ కార్మికుల ఆకలి కేకలు ప్రభుత్వాల కు పట్టవా, పది నెలలు కార్మికులకు వేతనాలు ఇవ్వక పోతే వారి కుటుంబాలు ఏ విధంగా జీవించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ అధికారులపై మండి పడ్డారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ కార్మికుల రాష్ట్ర పిలుపులో భాగంగా పోరు మామిళ్ల ఏఐటీయూసీ మండల సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలపై ఈఓపిఆర్‌డి భాస్కర్ బాబుకు వినతిపత్రం అందించారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛభారత్ కార్మికులను ఏర్పాటు చేసి వారి జీతాలు ఇవ్వడంలో నిమ్మకునీరు ఎత్తినట్లు ఉండడం సరైన పద్ధతి కాదన్నారు. అలాగే కార్మికులకు 15 ఫైనాన్స్‌లో నుండి ప్రతినెల జీతాలు అందిం చాలని, పదివేల రూపాయలు ఇవ్వాలని,680 జీవోను తెచ్చినప్పటికీ అమలు నోచుకోవడంలో ఏ ఒక్క పంచాయతీ కూడా చేయకపోవడం దౌర్భాగ్యమైన చర్య అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని, మున్సిపాలిటీ తరహాలో కనీస వేతనం 21000 అమలు చేయాలని, సంవత్సరానికి మూడు జతల యూనిఫాంలు, సబ్బులు నూనె, బ్లౌజులు తో పాటు గుర్తింపు కార్డులు అందించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని,వారు అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు రామయ్య, శ్రీరాములు, యోహాన్, దానం, ఓబయ్య, వెంకటేష్, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

రూ.7.48లక్షలు రికవరీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని జగనన్న లేఅవుట్ కాలనీలో నిర్మాణంలో ఉన్న గృహాలకు సంబందించి జిల్లా ఉన్నతాధికారులకు పంపిన తప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులకు సంబందించి మంజూరు కాబడిన రూ.7.48లక్షల మొత్తాన్ని గృహ లబ్ధిదారుల ఖాతాల నుండి రికవరీ చేశామని మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ విశాలాంధ్రకు తెలిపారు. ప్రోగ్రెస్ రిపోర్టులో ఉన్న 68 గృహాలలో నేటికి 43 గృహాలను ఆ మేరకు పూర్తి చేశామని వివరించారు. మరో 19 గృహాలకు సంబందించి రూ.7.48లక్షల మొత్తాన్ని ఆయాగృహ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల నుండి రికవరీ చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేశామన్నారు. మిగిలిన 6 గృహ నిర్మాణాలు ప్రోగ్రెస్‌లో నివేదించిన మేరకు మరో రెండు రోజుల్లో పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సెలవుదినాలైన శని, ఆదివారాలలో కూడా గృహ నిర్మాణం పనులను సంబందిత ప్రభుత్వ యంత్రాంగం దగ్గరుండి చేయించడం జరిగిందని ఆయన తెలిపారు.

9వ వార్డులో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి"

విశాలాంధ్ర-కమలాపురం : నగర పరిధిలోని 9వ వార్డులో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు కాకర భాషలు మండల టిడిపి నాయకులు 9వ చెప్పలి రోడ్డు, అక్కదేవతల కాలనీ పైడిమాన కాలనీ, మాచిరెడ్డిపల్లె రోడ్డులల్లో 9వ వార్డు లో వార్డులో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటి ఇంటికి వెళ్ళి ఈ ప్రభుత్వంలో కమలాపురం ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పుత్తా నరసింహారెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాముని రెడ్డి, నియోజకవర్గ రైతు నాయకుడు ప్రభాకర్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, ఎర్రబల్లి సుబ్బారెడ్డి, నాగారెడ్డి ధర్మారెడ్డి, మాజీ హాస్పిటల్ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి లోకేశ్వర్ రెడ్డి, బోయిళ్ళ శివశంకర్ రెడ్డి, యాపరాల చంద్ర, గుజ్జుల నారాయణ యాదవ్, దాది రామయ్య, పల్లె రామసుబ్బారెడ్డి, నాగేంద్రా రెడ్డి, శ్రీనువాసులు, లక్ష్మీనారాయణ, ఆకుల రెడ్డయ్య, నరసింహ, పాల్గొన్నారు.

యోగాతో ఒత్తిడిని జయించవచ్చు

విశాలాంధ్ర-కాశినాయన : యోగాతో ఒత్తిడిని జయించవచ్చునని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భవ్య పేర్కొన్నారు. కాశినాయన మండలంలోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల లో హెచ్.ఎం. రవీంద్రబాబు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్యమేళా వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్య క్రమములో సైకిల్ తొక్కడం, యోగా, ధ్యానము, వ్యాయామము తదితర అంశాలపై విద్యార్థులకు భవ్య అవగాహన కల్పించారు. వీటి వలన క్షయ,క్యాన్సర్, బి.పి. డయాబెటీస్, సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. సైకిల్ ఉపయోగిం చడం వలన వాతావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. విద్యార్థులు ప్రతిరోజు గుడ్డు తీసుకోవడంవలన రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులతో యోగా, ధ్యానం, వ్యాయామాలు చేయించారు. ఈ కార్యక్రమములో ఎ.ఎన్.ఎం. మెహరున్నీ సా, ఆశ కార్యకర్త సుహాసిని, ఉపాధ్యాయులు కొండయ్య, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు

కసరుతున్న ఎండలు

విశాలాంధ్ర-పులివెందుల: మహాశివరాత్రి పండుగ రానున్న నేపథ్యంలో రోజు రోజుకు ఎండలు కసరుతు న్నాయి. సాధారణంగా శివరాత్రి పర్వదినం అనంతరం ఎండలు ప్రారంభమవు తాయి. ఈ దఫా శివరాత్రి పండుగకు ముందే ఎండలు హడలెత్తిస్తున్నాయి. ఉదయం 8గంటలు తర్వాత ఎండలు తీవ్రతర మవున్నాయి. అక్టోబరు, నవంబరులో మొదలయ్యే చలి శివరాత్రికి శివశివ అంటూ వెలిపోతుందని పెద్దల నానుడి. ఇక ఉగాదికి ఊడ్చుకుని వెళుతుందం టారు. అయితే ఈ దఫా ఫిబ్రవరిలో శివరాత్రి పండుగ వచ్చింది. సాధరంగా మార్చి నుంచి మే వరకు ఎండలు దంచికొడతాయి. ఈ ఎండలు ఎప్పుడెప్పుడు ముగుస్తాయా అంటూ ప్రజలు వేడు కుంటారు కూడా. అటువంటి ఎండలు ఫిబ్రవరిలోనే విశ్వరూపం చూపిస్తున్నాయని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. విపరీతమైన ఎండలకు ముఖ్యంగా వడదెబ్బ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలుతాయని వైద్యులు చెబుతున్నారు. కావున ఎండలు ముగిసే వరకు ముఖ్యంగా రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని వైద్యులు వెల్లడిస్తున్నారు. ఏదిఏమైనా కసరే ఎండలకు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై కూడా ఉందని చెప్పవచ్చు.

మేళా వారోత్సవాలపై సైకిల్ ర్యాలీ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఆయుష్మాన్ భారత్- ఆరోగ్య మేళా వారోత్స వాలను పురస్కరించు కొని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల సారధ్యంలో మంగళ వారం పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులు రాజశేఖర్, జ్యోత్స్న మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యానికి భరోసానిస్తూ అయుష్మాన్ భారత్ పేరిట పలు వైద్యసేవలను అందించేందుకు చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. అందులో భాగంగా ఆరోగ్య సంరక్షణ సేవలు, ఉచిత ల్యాబ్ పరీక్షలు, మందులు, ఆరోగ్య గుర్తింపు నెంబరు జారీ, టీబీ మెడిసిన్ సేవలు, మధుమేహం, రక్తపోటు, నోటి కేన్సర్, క్షయ వంటి వాటితో పాటు కంటి, చెవి, ముక్కు, గొంతు పరీక్షలను నిర్వహించడమే కాకుండా మాతా శిశు సంరక్షణ సేవలను అయుష్మాన్ భారత్‌లో పొందుపరచడం జరిగిందని వారు వివరించారు. ప్రజలు అవగాహన పెంచుకొని ప్రభుత్వ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. తొలుత ర్యాలీని మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ జెండా ఊపి ప్రారంభించగా కార్యక్రమంలో పీహెచ్‌సీ అధికారులు, సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చిలమకూరులో: అలాగే చిలమకూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో చిలమకూరు గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించి ప్రజలలో వైద్యసేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాళ్లు సురేష్మా, సుచరిత, హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ విజయకుమారి, ఎంఎల్‌పీహెచ్ శోభ, ఆశ కార్యకర్తలు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన రంగస్థల నాటక ప్రదర్శనలు

విశాలాంధ్ర- పులివెందుల: స్థానిక పూలంగళ్ల కూడలి వద్ద సోమవారం రాత్రి నిర్వహించిన రంగస్థల నాటక ప్రదర్శనలు అలరించాయి. రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శివజ్యోతి కళామండలి సంస్థ నేతృత్వంలో శ్రీకృష్ణరాయభారం నుంచి పడకశీను, దేవనర్తకి నుంచి భవాని శంకరం సన్నివేశం, అనంతరం సత్యహరిశ్చంద పూర్తి నాటకం ప్రదర్శించారు. ఏడాదికొకమారు నిర్వహించే రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం పరిపాటి. ఈ నేపథ్యంలో వివిధ నృత్య పాఠశాలలతో పాటు హరికథ, సాంఘిక నాటకం సాసవల చిన్నమ్మ కథతో పాటు శివజ్యోతి కళామండలి వారికి కూడా ఆలయ కమిటీ సభ్యులు అవకాశం ఇచ్చారు. అంతరించిపోతున్న కళారంగం పట్ల ప్రతి ఏటా ఆలయ పాలక మండలి చేయూతనందించడం గొప్ప విషయంగా ఆ ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నారు. చక్కటి హావభావాలతో ముత్యముల వంటి పద్యాలను రంగస్థల కళాకారులు చక్కగా ఆలపించారు. సోమవారంతో రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా ముగిసినట్లు ఆలయ కమిటీ సభ్యులు పొట్టిపాటి మాధవాచారి వెల్లడించారు.

వైసిపి పాలనలో ఇదేం కర్మ రాష్ట్రానికి

విశాలాంధ్ర - వల్లూరు : వైసిపి మూడున్నరేళ్ల పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుం టే, మరోవైపు నిత్యవసర ధరలను అమాంతంగా పెంచడంతో ప్రజలు ఇదేం కర్మ అంటూ ప్రశ్నిస్తున్నారని టిడిపి మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దపుత్త గ్రామంలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకుంటున్న జగన్ సర్కారు రైతుల నుంచి నేటి వరకు ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. పండించే పంటలకు కూడా కనీసం మద్దతు ధర లేదన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ప్రజల కష్టాలు తీరాలంటే టిడిపిని గెలిపించాలని కోరారు. అనంతరం. ప్రజలతో కలిసి ఇదేం కర్మ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టి రాఘవరెడ్డి, వీర సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రామ సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి, రాజారెడ్డి, దస్తగిరి, ఓబులేసు, నాగ సుబ్బారెడ్డి, చిట్టిబాబు,శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

విశాలాంధ్ర - మైదుకూరు : పుల్వామా అమర వీరుల దినోత్సవం పురస్కరించుకుని అమ్మ సేవా సమి తి ఆధ్వర్యంలో మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వేదవ్యాస హైస్కూల్ నందు పుల్వామా దాడిలో అమరులైన వీరసైనికుల చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మైదుకూరు పురపాలక కమిషనర్ డి.రాముడు విద్యార్థుల ఉద్దేశిం చి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశం పట్ల అంకితభావం కలిగి, దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగానికి కైనా సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు వంకెల రామసుబ్బారెడ్డి, కర్రి పుల్లయ్య ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఘనంగా సన్మానిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాగ్దాడం శివశంకర్, ఆదరణ సేవా సంస్థ కిన్నెర ప్రసన్నకుమార్,ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు పోలిశెట్టి శివకుమార్, కృష్ణారెడ్డి , పాఠశాల కరస్పాండెంట్ బర్రె రామిరెడ్డిలు పాల్గొన్నారు.

NAME CHANHE

I **Syed Mahaboob Basha** holding of Indian passport number T2417304S/o Shaik khasimsab resident of Dno 2-361 sastri nagar akkayapalli Kadapa city ysr. district Have change my name as Given Name **MAHABOOB BASHA surname Shaik**

శ్రీ రామస్వామి దేవాలయము టి.కొత్తపల్లి (గ్రామము), మైదుకూరు (మండలం), కడప జిల్లా.

e-Procurement Tender

NIT No. COE/537/2022-69 Dt. 25.01.2023

దేవాలయ పున:నిర్మాణము కోరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడ మైనది. వివరాలకు https://tender.apeprocur ement. gov.in వెబ్‌సైట్ ను చూడగలరు.

ఇట్లు, ధర్మకర్త, బండి సుబ్బారావు Cell :8985258818

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



ప్రాజెక్టుల సందర్శనను జయప్రదం చేయండి
సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నేతృత్వంలో సీపీఐ రాష్ట్ర బృందం ఫిబ్రవరి 13 నుంచి 22వరకు రాష్ట్ర వ్యాపితంగా ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా 15,16 తేదీల్లో రెండు రోజుల పాటు అన్నమయ్య జిల్లాలో జరిగే ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమంలో జిల్లా రైతాంగం, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు తెలిపారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ 15వ తేదీన సాయంత్రం 4 గంటలకు వెలిగిల్లు ప్రాజెక్టు సందర్శించి అనంతరం 5 గంటలకు రాయచోటి తహశీల్దార్ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం జరుగుతుందని, రాత్రి మదనపల్లి లో బసచేసి 16వ తేదీన మదనపల్లిలో హంద్రీ నీవా కాలువ సందర్శన జరుగుతుందని తెలిపారు.రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, రైతులు, ప్రజలు పాల్గొనాలని కోరారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల మరమ్మతులకు ప్రత్యేకంగా నిధులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు.

కర్ణాటకలో ఎగువ భద్ర (అప్పర్ భద్ర) పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ.5,300 కోట్లు మంజూరు చేసిందని ఇది ముమ్మాటికీ తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేయడమే అన్నారు . ఎగువ భద్ర ప్రాజెక్టును నిర్మిస్తే రాయలసీమ జిల్లాలు భవిష్యత్తులో ఎడారిగా మారడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కల వెంకటేష్, ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు వెంకటేష్, ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

నాగన్నను పరామర్శించిన రాంప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం : రామాపురం మండలం. నల్లగుట్టపల్లె పంచాయితీ. బి.రాచపల్లికు చెందిన టీడిపి కార్యకర్త మేరా నాగన్న అనారోగ్యంతో బాధపడుతు న్నారని తెలుసుకొని మంగళవారం రాయచోటి టీడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరా నాగన్న త్వరగా ఆరోగ్యంగా కొలుకోవాలని కోరా రు. నాగన్న కుటుంబాన్ని పరామర్శించారు. టిడిపి పార్టీ కార్యకర్తకు అన్ని విధాల తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అల్లా బకాష్, రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాడు- నేడు పనులను పరిశీలించిన ఈఈ

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని కసిరెడ్డి గారి పల్లి పంచాయతీ కొత్తపల్లి లో నాడు -నేడు కింద చేపట్టిన అంగన్వాడి భవనం నిర్మాణాలు పరిశీలించిన ఈ ఈ సమగ్ర సర్వ శిక్ష అభియాన్ నిధులతో చేపడుతున్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాల పనులు హసనాపురం పంచాయతీ వడ్డేపల్లి. చీకటి వాండ్ల పల్లె గ్రామాలలో జరుగుతున్న నాడు- నేడు పాఠశాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల అంగన వాడి భవన్ నిర్మాణాల పనులు నాణ్యతతో పనులు చేయాలన్నారు .త్వరగా పనులు పూర్తిచేసిబిల్లులు పొందాలన్నారు. నాణ్యత పైన పలు ప్రమాణాలు పై సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో జేఈ జిలాని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

మహిళకు గాయాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని దేవపట్ల గ్రామం వడ్డేపల్లి వద్ద మంగళవారం లారీ ఢీకొన్న సంఘటనలో శకుంతలమ్మ అనే మహిళకు గాయాలయ్యాయి. వివరాల్లోకెళ్తే దేవపట్ల గ్రామం వడ్డేపల్లి కి చెందిన శకుంతల పిల్లలు స్కూల్ నుండి వచ్చి వ్యాన్ దిగడంతో వారిని తీసుకురావడానికి రోడ్డు దాటి వెళుచుండగా కలకడ వైపు నుండి రాయచోటి వైపు వెళు న్న లారీ ఢీకొనడంతో గాయాల య్యాయి. గాయపడ్డ మహిళను 108 సహాయంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వార్డు బాట పట్టిన పీలేరు సర్పంచ్

విశాలాంధ్ర -పీలేరు: పీలేరు సర్పంచ్ హబీబ్ భాష వార్డు బాట పట్టారు మండలంలోని ఒకటవ వార్డు కావలి పల్లె నందు ఆయన పర్యటించారు. వార్డులో ఉన్న సమస్యల ను ఆ ప్రాంత వాసులతో అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఎక్కువగా పేరుకుపోయిన చెత్తాచెదారము పిచ్చి మొక్కల ను అప్పటికప్పుడే కార్మికుల పంచాయతీ కార్మికుల చేత తొలగించడం జరిగిందని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ అభివృద్ధి తమ లక్ష్యమని పీలేరు సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయ కులు ఉదయ్, ఆనంద్, దాదా వల్లి,మునీర్, షబ్బీర్,దావూద్ పాల్గొన్నారు.

సబ్ సెంటర్ ను పరిశీలించిన సీఎవైడీ అధికారులు

విశాలాంధ్ర-నందలూరు: నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అరవపల్లి జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కడప క్రికెట్ అసోసియేషన్ సబ్ సెంటర్ ను మంగళవారం క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ వైయస్సార్ డిస్టిక్ (సి ఎ వై డి) డి సి ఓ ఖాజా మొహిద్దిన్, ఊమెన్ క్రికెట్ ఇంచార్జ్ అండ్ ఈసీ మెంబర్ విష్ణు , మెన్స్ సి ఎ వై డి అపెక్స్ మెంబర్ దౌల , ఐపీఎల్ అండ్ రంజి క్రీడాకారుడు విజయ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందలూరు సబ్ సెంటర్ లో క్రీడాకారులకు అనువుగా అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తాము అని తెలి పారు. ఒక సిమిట్ వికెట్, కొత్త ఆస్ట్రో వికెట్ ను వేస్తా మన్నారు.ఊమెన్ క్రికెట్ క్రీడాకారుల కు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాము అని తెలిపారు. అలాగే సబ్ సెంటర్ లోని మంచి క్రీడా కారులను గుర్తించి జిల్లా స్థాయి లో ఎంపిక చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ సి ఏ వీడియో అనలిస్ట్ రెహ్మాన్, సబ్ సెంటర్ కోచ్ లు గయాజ్,ఫిరోజ్ ఖాన్ లోడి, ట్రైనర్ కోటి, క్యురేటర్ హరి పాల్గొన్నారు.

మిట్స్‌లో బ్లాక్‌డే

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె నందు నేషనల్ క్యాడెట్స్ కాప్స్ (ఎన్.సి.సి.) వారు "బ్లాక్ డే" ను నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళాశాల సి.ఎస్.టి విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ మన దేశంలో భారతీయ సైనికులపై జరిగిన పుల్వామా దాడికి నిరసనగా ఈ బ్లాక్ డేను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథిపురా (అవంతిపురా సమీపం లో) లో కారుతో ఆత్మాహుతి బాంబు దాడి జరిగింది. ఈ దాడి కారణంగా 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) సైనికులు, ఒక ఉగ్రవాది మరణించారు. ఈ దాడులకు నిరసనగా భారత ప్రభుత్వం పుల్వామా దాడిలో చిరస్మరణీయులైన భారతీయ సైనికుల ఆత్మశాంతి కోసం ఈ బ్లాక్ డే ను నిర్వహిస్తూనట్లు గా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు మరియు ఎన్.సి.సి. క్యాడెట్స్ సైనికుల ఆత్మశాంతి కోసం 2 నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో గణిత విభాగాధిపతి డాక్టర్ రమేష్ రెడ్డి, ఎన్.సి.సి. లెఫ్ట్ నెంట్ డాక్టర్ నవీన్ కుమార్, ఎన్.సి.సి. క్యాడెట్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-గాలివీడు: మామిడి పూత మరియు పిందె దశలో రైతులు చేపట్టవలసిన కార్యక్రమా లపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఉద్యాన వన శాఖ అధికారిణి టి.నాగమణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నులివీడు,సీసీ పల్లె గ్రామాల్లో మామిడి పూత మరియు పిందే సమయంలో లో చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యల పై రైతులకి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు తెల్ల పూత దశలో ఎలాంటి రసాయన మందులు పిచికారీ చేయకూడదని తెలిపారు. మామిడి నల్ల పూత దశ అనగా పిందె బఠాణీ గింజ సైజులో ఉన్నప్పుడు ఆశించే తేనె మంచు పురుగు, బూడిద తెగులు, పక్షి కన్ను తెగులు, మరియు పిందె రాలడం నివారణ కు థయో మిథక్సిన్ 0.3 గ్రా. లీటర్ నీటికి మరియు రోకో ఒక గ్రాము లీటర్ నీటికి మరియు ప్లానోఫిక్స్ 0.25 మి.లీ లీటర్ నీటికి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సహాయకులు రాణా ప్రతాప్, వికాస్ కుమార్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కోరిన కోర్కెలు తీర్చే ఈశ్వరుని పుట్టి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మేజర్ గ్రామపంచాయతీ టౌన్ రైల్వేస్టేషన్ రోడ్డులోని ఆదర్శ విద్యానికేతన్ సమీపంలోని వడ్డిపల్లి వద్ద వెలసిన శ్రీ ఈశ్వరుని పుట్ట చుట్టూ భక్తిశ్రద్ధలతో ప్రదక్షి ణలు చేసిన వారికి వారు కోరుకున్న కొర్కెలు తీరుతున్నాయి. ఆలయ నిర్వాహకులు ఇసుక రెడ్డెయ్య ఆధ్వర్యంలో ఈశ్వరుని గుడి అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతున్నది. ప్రతి సోమవారం గుడిలో ప్రత్యేక పూజలు కొనసాగుతు న్నాయి. భారీ వరదల్లో కూడ ఈశ్వరుని పుట్ట చెక్కుచెదరలేదు. మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకుని గుడి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. దయగల దాతలు ముందుకు వచ్చి ఈశ్వరుని ఆలయం అభివృద్ధికి సహాయ సహకారాలు అందించి సహకరించాలని ఇసుక రెడ్డెయ్య కోరుతున్నారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ టెస్ట్ ఇంగ్లీష్ ప్రోగ్రాం నిర్వహణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళా శాలలో మంగళ వారం నాడు ఇంటర్నేష నల్ టెస్ట్ ఇంగ్లీష్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో 45 రోజులు పాటు ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ అంశాలపై శిక్షణ తరగతులను నిర్వహిస్తారని కార్పొరేట్ ట్రైనర్ మరియు రిసోర్స్ పర్సన్ డేనియల్ సాంసన్ వివరించారు ఈ శిక్షణ కార్యక్రమం ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్య కోసం అవసరమగు ఐ ఈ ఎల్ టి ఎస్ అర్హత పరీక్షకు దోహదపడుతుందని తెలియజేశారు శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ఉచిత ఇంటర్నేషనల్ టెస్ట్ ఇంగ్లీష్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకుని లబ్ధి పొందాలని సూచించారు ఈ కార్యక్రమం తో పాటు అర్థమెటిక్ రీజనింగ్ వంటి అంశాలపై శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ వివిధ విభాగాధిపతులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం: టీడీపీ

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అవలంబిస్తున్న అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం గా ఉన్నారని టిడిపి సీనియర్ నాయ కులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చమర్తి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం దేశంలో ఏ నాయకుడి పాదయాత్ర కు లేని అడ్డంకులు లోకేష్ బాబు యువగళం పాదయాత్రకు సృష్టిస్తున్నా రని అన్నారు. గతంలో జగన్ రెడ్డి ఏ అడ్డంకులు లేకుండా 4,600 కి.మీ.లు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. పోలీసులు జగన్ రెడ్డికి బానిసలుగా మారి ప్రతినిత్యం లోకేష్ బాబు పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారని.. ఎవరు ఎన్ని విధాలుగా ప్రయత్నించిన మొక్కవోని దీక్షతో వెనకడుగు వేయకుండా లోకేష్ బాబు పాదయాత్ర కొనసాగిస్తున్నారని., యాత్రను పూర్తి చేసి చరిత్ర సృష్టిస్తారని అన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డి విజయం తథ్యమని అన్నారు. ఉద్యోగులకు పదో తేదీ వరకు కూడా జీతాలు పడని పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని తెలిపారు. సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పి, మడమ తిప్పారని విమర్శించారు. ఉద్యోగుల పట్ల జగన్ రెడ్డి వ్యవహరించిన మోసపూరిత వ్యవహారమే నేడు రాంగోపాల్ రెడ్డి విజయానికి బాటలు వేస్తాయని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక, అవినీతి పాలనకు రానున్న ఎన్నికలలో ఉద్యోగులు, ప్రజలు చేసే నిశ్శబ్ద విప్లవాన్ని వైకాపా తట్టుకోలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజక్టుల సందర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గాలివీడు: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో సీపీఐ బృందంతో కలసి రాష్ట్రవ్యాప్తంగా ప్రాజక్టుల సందర్శన కార్యక్రమాన్ని జయ ప్రదం చెయ్యాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 13 నుండి 22 వరకు జరిగే ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమంలో భాగంగా ఈనెల 15 వతేదీ బుధవారం వెలిగళ్ళు జలాశయం సందర్శనకు రామకృష్ణ సారధ్యంలో రాష్ట్ర సీపీఐ బృందం వస్తున్నందున పెద్దఎత్తున రైతులు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.పర్యటన సందర్భంగా మంగళవారం అన్నమయ్య జిల్లా సీపీఐ నాయకులు వెలిగల్లు జలాశయం పరిసర ప్రాంతాలను పరిశీలించి ఏర్పాట్లు పై సమీక్షించారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి,నియోజకవర్గ సహాయ కార్యదర్శి జక్కుల వెంకటేష్,భాస్కర్, కృష్ణమూర్తి, పుల్లయ్య, పాల్గొన్నారు.

గుర్రంకొండ ఉర్దూ లైబ్రరీ కొత్త కమిటీ

విశాలాంధ్ర- మదనపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు రాష్ట్రంలోని అన్ని ఉర్దూ లైబ్రరీలకు నూతన కమిటీలను ఎన్నుకోవా లని ప్రభుత్వం ఆదే శించ డంతో ఇవాళ గుర్రంకొండ లో ఉర్దూ లైబ్రరీలోని నూతన కమిటీని ఎన్నుకో వడం జరిగింది. సర్పంచ్ మెహర్ తాజ్ ఎంపీటీసీ ఖదీర్ మాట్లాడుతూ ఉర్దూ లైబ్రరీ కోసం ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులందరూ నిత్యం లైబ్రరీకి వచ్చేటట్లు అవగాహన కల్పించాలని కోరారు. కొత్త కమిటీ అధ్యక్షులుగా కరీముల్లా, సర్పంచ్ మైమున్నీసా, కన్వీనర్ కుసుమ, కమిటీ సభ్యులుగా ఖదీర్, ఎండి జమీర్ అల్లా , ప్రకాష్ ,సిదాయతుల్లా హుసేని తదితరులకు ఎన్నుకున్నారు.

తోటబడి నిర్వహణపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-రామాపురం : ప్రకృతి వ్యవసాయం ద్వారా మామిడి తోటలలో ప్రస్తుత సీజన్లో తోటబడి నిర్వహించి మంచి పూత పిందె ఉన్న సమయంలో రైతులకు శిక్షణ కార్యక్రమం. మంగళవారం ఉద్యాన శాఖ అధికారిని నాగమణి వ్యవసాయ శాఖ అధికారులు నాగమణిలు పేర్కొన్నారు. పకృతి వ్యవసాయ పద్ధతిలో పాటించి మామిడి తోటలు మంచి దిగుబడిని ఇస్తాయన్నారు. రామాపురం మండలం రాచాపల్లి గ్రామానికి చెందిన పకృతి వ్యవసాయ ఐటి యువరైతు శ్రీనాథ్ రెడ్డి క్షేత్రాన్ని సందర్శించి అందులోని మెలుకువలను సూచనలను అధికారుల సమక్షంలో ఆయన క్షుణ్ణంగా వివరించారు. వీటిని ప్రతి రైతు పకృతి వ్యవసాయపు యాజమాన్య పద్ధతులు వివరించారు. రైతులకు వేసవిలో పంట చిగుళ్ల సమయంలో ముద్దపూత పండు వర్షం వచ్చే సమయంలో చేయవలసిన పద్ధతులను రెండు గంటలపాటు రైతులకు ఈ శిక్షణ ద్వారా వివరించారు. పూత, కాయ., సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సరిగ్గా పాటించక ధరను కోల్పోతున్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి ఎస్ఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: అగ్ని ప్రమా దాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అగ్ని మాపక ఎస్ఐ కె. విజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అగ్నిమాపక కార్యాల యం వద్ద హాస్టల్ విద్యార్థు లకు, వార్డన్లకు గ్యాస్ వినియోగంపై జరిగిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడా రు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించిన వెంటనే అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. గ్యాస్ సిలిండర్ వద్ద మంటలు లేసినప్పుడు భయాందోళనలకు గురికాకుండా ఎలా ఆర్పాలి అనేదానిపై అవగాహన కల్పించారు. వరద ప్రవాహాన్ని తక్కువ అంచనా వేయరాదన్నారు. వరదల సమయంలో కాలువలు వంకలు దాటడానికి సాహసం చేయరాదన్నారు. ఈత రానివారు నీటి గుంతలలోకి వెళ్ళరాదన్నారు. ఈత వచ్చిన వారు కూడా ఒకానొక సమయంలో నీటి గుంతలలో ఇరుక్కు పోయి మృత్యువాత పడే అవకాశం ఉందన్నారు. అసలు నీటి గుంతల వద్దకు వెళ్ళరాదని సూచించారు. ఫైర్ సిబ్బంది వెంకటసుబ్బయ్య, ప్రదీప్‌కుమార్, శేషయ్య, నవీన్ కుమార్, సుబ్బరాయుడు, వెంకటేష్ రాజు సదస్సులో పాల్గొన్నారు.

వాహనంతో సహా ఎర్రచందనం స్వాధీనం

విశాలాంధ్ర -పీలేరు : వాహనంతో సహా ఎర్రచంద నాన్ని స్వాధీనం చేసుకు న్నట్లు ఎఫ్ఆర్ఓ వెంకట రమణ తెలి పారు.ఆయన స్థానిక విలేకరు ల సమావేశంలో మాట్లాడుతూ సంచారదల నిఘా విభాగం డిఎఫ్ఓ కిరణ్ కు అందిన రహస్య సమాచారం మేరకు తమ ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి చిత్తూరు జిల్లా తిరుపతి బెంగళూరు బైపాస్ రంగంపేట క్రాస్ వద్ద వద్ద నిఘా ఉంచి ఉండగా సుమారు ఒకటిన్నర గంట ప్రాంతంలో ఓ వాహనం అతివేగంగా వచ్చుచుండడాన్ని తాము గమనించామని తెలిపారు. వాహనాన్ని ఆపుటకు తమ సిబ్బందిచే ప్రయత్నించగా తమను చూసి డ్రైవరు అందులో ఉన్న మరొకరు చీకటిలో పారిపోయా రని ఆయన తెలిపారు. సదరు ఏపీ 39 ఎఫ్ 9227 గల వాహనంలో తనిఖీ చేయగా సుమారు పది ఎర్రచంద నపు దొంగలు వీటి పరువు 313 కేజీలుగా ఉన్నాయని వీటి విలువ 18 లక్షలు ఉంటుందన్నారు. ఈ దాడిలో ఎఫ్ బి ఓ ప్రతాప్ కుప్పు స్వామి ప్రొటెక్షన్ వాచర్స్ ప్రభు తేజ దేవేంద్ర పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు : డిఎం

విశాలాంధ్ర-పీలేరు: మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా 18 19న రెండు రోజుల పాటు పీలేరు డిపో నుండి తలకోనకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలకోనకు 20 బస్సులు కేటాయిం చామని భాకరాపేట నుండి నాలుగు బస్సులు బోడవాండ్ల పల్లి నుండి మూడు బస్సులు బసన్న గారి పల్లె నుండి మూడు బస్సులు స్పెషల్ సర్వీసులుగా నడపబడతాయని ఆయన పేర్కొన్నారు అలాగే మహాశివరాత్రి రోజు ప్రత్యేక బస్సులు పీలేరు నుండి కలకడ జరికోనకు కూడా నడపబడతాయని ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీలేరు డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలిపారు.

ఎగువ భద్ర నిర్మిస్తే రాయలసీమ ఎడారే
నేడు మదనపల్లికి సిపిఐ ప్రాజెక్టుల పరిశీలన బృందం

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: కర్ణాటక రాష్ట్ర సరిహద్దున వున్న తుంగ భద్ర ప్రాజెక్టు నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టుల పరిశీలన కోసం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ గారి నేతృత్వంలో సిపిఐ బృందం బయలు దేరిందని, ఈ బృందం నేడు మదనపల్లికి చేరుకుంటుందని మదనపల్లి సిపిఐ నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ తుంగభద్ర ఎగువ బాగాన ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణం జరిగితే రాయలసీమ భవిష్యత్తులో ఎడారిగా మారు తుందన్నారు. చుక్క నీరుకూడా దిగువ ప్రాంతానికి రావని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం పైన కూడా బిజెపి ప్రేమాభిమానాలు లేవని కేవలం వాళ్ళ రాజకీయ లబ్ధి కోసమే ఎగువ భద్రకు జాతీయ హోదాను కల్పించారన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుకు బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు.రాష్ట్ర ప్రయోజనాలకు కేంద్ర ప్రభుత్వం దెబ్బ కొడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ గాని నోరు మెదిపి న పరిస్థితి లేదని,రాష్ట్ర ప్రయోజనాలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్ట్ లపైన నదీజలాలపైన ఒక నివేదికను తయారు చేసి భవిషత్ లో సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దయెత్తున పోరాటం నిర్వహించడానికి ఈ పరిశీలన చేపడుతున్నారని తెలియజేశారు. మదనపల్లి పట్టణ సమీపంలో వున్న చిప్పిలి సమ్మర్ స్టోరజ్, హంద్రీ నీవా కాలువను సిపిఐ బృందం గురువారం పరిశీలన చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి క్రిష్ణప్ప,నియోజకవర్గ కార్యదర్శి కె మురళి,తిరుమల,మాధవ్, ఓబులేసు పాల్గొన్నారు.

జాతరలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి: ఆర్డీఓ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఈ నెల 20 21 22 తేదీల్లో జరగబోవు గంగమ్మ జాతరలో భక్తులకు ఏదైనా లోపించి భక్తులు ఇబ్బందులు పడితే ఆ శాఖ అధికారులపై చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా ఆర్డీవో రంగస్వామి పేర్కొన్నారు మంగళ వారం స్థానిక గంగమ్మ జాతరలోనీ కార్యనిర్వహణ అధికారి కార్యాల యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఒక్కొక్క శాఖ అధికారితో మాట్లాడారు ముఖ్యంగా విద్యుత్తులో ఎలాంటి అంతరాయం కనుక్కుంటా విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు చాందిని బండ్లు పురవీధుల గుండా ఊరేగింపులో విద్యుత్తు తీగలు ఎక్కడ అంతరాయం కలగకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. అలాగే అధికారులు భక్తులకు తాగునీరు, పారిశుద్ధంపై శ్రద్ధ వహించాలన్నారు. సమస్య లేకుండా ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. పారిశుద్ధంపై పూర్తిస్థాయిలో జాగ్రత్తలు తీసు కోవాలి అన్నారు పారిసుద్యం లోపిస్తే చర్యలు తప్పమన్నారు. అలాగే జాతరలో ఎప్పటికప్పుడు భక్తులు సౌకర్యాల కోసం అధికారులు స్పందించాలన్నారు. జాతర ముగిసేంతవరకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇక్కడే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 108 ,104 వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు అక్కడక్కడ ట్రాఫిక్ అంతరాయం కలక్కుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. చాందిని బండ్లు 9 అడుగులు ఎత్తు కట్టుకోవాలని తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. గంగమ్మ జాతర ప్రాంతంలో నాటు సారా పై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీధర్,ఆలయ చైర్మన్ సామల నరసింహారెడ్డి, ఈ ఓ రవీంద్ర రాజు, ఎంపీటీసీ సమరసింహారెడ్డి,సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ హరినాథ్ , ఎంపీడీవో వెంకట రామిరెడ్డి,సీఐ వరప్రసాద్ ఎస్ఐ వినోద్ కుమార్ ఇంచార్జ్ తాసిల్దార్ నరసింహులు వీఆర్వో పుష్పరాజ్ ఈ ఓ పిఆర్డి పట్నాయక్ కడప రాయచోటి పులివెందుల డిపోల అధికారులు ఆలయ కమిటీ సిబ్బంది అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

చేతిపంపులకు మరమ్మతులు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : ఈనెల 21, 22 తేదీలలో అనంతపురం గ్రామంలో జరగు గంగమ్మ జాతరలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు డిఈ శ్రీనివాసులు, ఏఈ కిషోర్ కుమార్లు చేతి పంపులు, కుళాయిలను మంగళవారం మరమ్మ తులు చేయించారు. జాతరలో భక్తులకు తాగు నీరు సమస్య తలెత్త కుండా గట్టి చర్యలు చేపడుతున్నట్టు డిఈ తెలిపా రు. అలాగే జాతర చుట్టూ ఉన్న చేతి పంపులను మంచినీటి కొళాయిల ను మరమ్మతులు చేసి భక్తులకు తాగునీరు అందిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ.

విశాలాంధ్ర-కె.వి పల్లి: అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ వై రాఘవ రెడ్డి, చిన్న కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉదయం సందర్శించారు. ఈ సందర్భం గా జిల్లా విద్యాధి కారి పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బైజుస్ ట్యాబుల విని యోగం గురించి పరిశీలించి ఆరా తీశారు. అలాగే లిప్ కార్యక్రమం అమలు గురించి తరగతుల అమలును పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలను చేశారు. అనంతరం ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. అనంతరం వగళ్ల లోని కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. జిల్లా విద్యాధికారి వెంట మండల విద్యా శాఖాధికారి పి రెడ్డి బాషా పాల్గొన్నారు. అక్కడ తరగతులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడా రు. వారికి అందుతున్న ఆరోగ్య, భోజన,వసతి, గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మరియు సిబ్బందితో సమావేశమై కేజీబీవీలో చేపడు తున్న రక్షణ చర్యలు విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతులను గురించి చర్చించి పలు సూచనలను జారీ చేశారు ఈ సందర్శనలో మండల విద్యాశాఖ అధికారి శ్రీ పి రెడ్డి భాషా ,కే జీ బి వీ ప్రిన్సిపాల్ శ్రావణి కూడా పాల్గొన్నారు.

పోతక్క పోలేరమ్మ ఆలయానికి గ్రానైట్ వితరణ

విశాలాంధ్ర -మదనపల్లి : పోతుబోలు పంచాయతీలో 24 గ్రామాల ఆరాధ్య దైవం పోతక్క పోలేరమ్మ జాతర మార్చి నెల 14,15 తేదిలలో వైభవంగా నిర్వహించడానికి గ్రామస్థులు అందరూ కలిసి నిర్ణయించినట్లు మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్ తెలియజేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం పోతపోలు గ్రామపంచాయతీలో వెలసిన శ్రీ శ్రీ పోతక్క పోలేరమ్మ ఆలయ పునర్నిర్మాణానికి ముస్లిం మైనార్టీ నాయకుడు, పోతబోలు మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్ రూ.1.20లక్షలు విలువచేసే గ్రానైట్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయం వద్ద గ్రామస్తులతో కలిసి ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోతబోలు చెరువు కట్టమీద వెలసిన దాదాపు 100 సంవత్సరాలు చరిత్ర గల అతి ప్రాచీన దేవాలయం దేవాలయంను పునర్మించుకోవాలనే ఉద్దేశంతో గ్రామంలో ఉన్న 24 పల్లెల్లో ఉన్న కుల మతాలకతీతంగా అందరూ ఏకమై ఈ దేవాలయాన్ని నూతనంగా పుణ్యం నిర్మించు కుంటున్నామని తెలిపారు .. అందులో భాగంగా పోతక్కా పోలేరమ్మ దేవాలయానికి సంబంధించి పూర్తిగా గ్రానైట్ పోతబోలు మాజీ సర్పంచ్ స్థానిక కస్పాకు చెందిన నేను అమ్మవారి మీద ఉన్న భక్తిశ్రద్ధలతో. ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో సుఖ సంతోషాలతో మంచి పంటలతో.గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకుంటూ మరీ ముఖ్యంగా ఈ అమ్మవారు దేవాలయంలో ప్రతి ఐదు సంవత్సరాలలో ఒకసారి గంగజాతర మరీ ముఖ్యంగా ముస్లింస్ అందరూ ముందరండి జరిపిస్తారన్నారు. అదేవిధంగా దాదాపు రెండు రోజులు కొన్ని వేల మంది భక్తదులులు పాల్గొని ఎంతో భక్తిగా జాతరను జరిపిస్తారన్నారు. వచ్చేనెల మార్చి 14, 15 తేదీల్లో అత్యంత వైభవంగా అమ్మవారి గంగజాతరను నిర్వహించేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే ఈ దేవాలయానికి దాదాపు రూ.30 లక్షలు పైగా గ్రామస్తులు అందరూ కలిసి ఆలయాన్ని పునర్నిర్మించుకున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సిపిఐ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీ తో గెలిపించు కోవడానికి రైల్వే కోడూరులో మంగళవారం సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు శివరామకృష్ణదేవరా, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి తుమ్మల కృష్ణ చైతన్య తదితరులు విస్తృత ప్రచారం చేపట్టారు. మంగవారం కోడూరు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు వెళ్లి బ్యాలెట్ నమూనా పత్రాలను అందజేసి ఉపాధ్యాయు, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులపై చైతన్యం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చిలో జరిగే శాసనమండలి ఎన్నికలలో నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలపై, గ్రాడ్యుయేట్స్ సమస్యలపై పోరాడే నాయకులను ఎన్నుకోవాలన్నారు. కాంట్రాక్టు, అవుట్ షోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, నిరుద్యోగు జాబు క్యాలెండర్ విడుదల చేయాలని రాయలసీమ అభివృద్ధి కోసం పోరాటం చేసి సాధించే అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు.

సౌత్ జోన్ జాతీయ స్థాయిలో రాణించిన చరణ్

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని ఊటుకూరు గ్రామపంచాయతీలోని కొండ్లో పల్లి యూపీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న చౌడవరం చరణ్ టైక్వాండో సౌత్ జోన్ జాతీయ స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం హర్షనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం విద్యార్థి చరణ్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, ప్రతాప్, విద్యా కమిటీ చైర్మన్ నరసింహ, గంగాధర్, రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేస్తాం: ఎంపీడీవో

విశాలాంధ్ర-చిన్నమండెం: ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల్ కోడ్ అమలులో ఉందని, ప్రతి ఒక్కరూ విధిగా ఎన్నికల కోడ్ను పాటించాలని ఎంపీడీఓ దివ్య సూచించారు. మంగళవారం మండ ల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను అధికారులు తొలగించారు. ఎంపీడీఓ దివ్య స్వయంగా పర్యవేక్షించారు.

17వ రౌండ్ సోషియల్ ఆడిట్
- ఉపాధి హామీ పీడీ మద్దిలేటి

విశాలాంధ్ర-చిన్నమండెం : రైతులు ఉపాధి హామీ పథకం కింద సాగు చేసి చనిపోయిన పలు రకాల పండ్ల మొక్కల స్థానంలో కొత్తవి నాటాలని ఉపాధి హామీ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ మద్దిలేటి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలోని సభాభవనంలో 17వ రౌండ్ సోషియల్ ఆడిట్ సమావేశం నిర్వహించారు. 01.04.2021 నుండి 31.03.2022 వరకు చేసిన పనులను తనిఖీలు చేవారు. ఈజీఎస్, పీఆర్, ఎస్ఎస్ఏ, ఆర్ఎడబ్ల్యుఎస్, ఫారెస్ట్ అన్ని శాఖలు కలిపి రూ.11,34,03,988 ఆడిట్ చేసినట్లు పీడీ తెలిపారు. ఈ ఆడిట్ నందు రూ.2,20,000 ముఖ్యంగా పని ప్రదేశంలో నేమ్బర్డ్స్ లేవని, అదే విధంగా ప్లాంటేషన్ వర్కులకు మొక్కలు చనిపోయాయన్నారు. 13 గ్రామ పంచాయతీలకు గాను రూ.11,500 రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ రవికుమార్, ఎంపీడీఓ దివ్య, ఎస్ఆర్పి తిరుమలేశ్, ఏపీఎం దేవసేన, జేసీ హరూన్బాషా, ఏపీఓలు హరిప్రసాద్,మాధవి, ఉపాధి సిబ్బంది, ఎస్ఏటీ సిబ్బంది పాల్గొన్నారు.

జనం లేక లోకేష్ పాదయాత్ర అట్టర్ ఫ్లాప్: వైసీపీ

విశాలాంధ్ర-సిద్దవటం : టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ చేపట్టిన 400 రోజులు 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర జనాలు లేక అట్టర్ ఫ్లాప్ అయ్యిందని వైఎస్ఆర్సీపీ వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు, మేయర్ సురేష్ బాబు అన్నారు. మండలంలోని మాధవరం -1 గ్రామంలో మంగళవారం వైఎస్ఆర్సీపీ రైతు విభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తోందన్నారు. ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పడిన 4 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమపళ్ళలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి డిబిటీ ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోనే నగదును జమ చెయ్యడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సుమారు 1.38 లక్షల మందికి శాశ్విత ఉద్యోగాలు కల్పించడంతో పాటుగా, 4 లక్షల మందికి గ్రామ వాలంటీర్లుగా నియమించి పార్టీలకతీతంగా, కుల, మత, ప్రాంత విభేదాలు లేకుండా లబ్ధిదారులకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు నేరుగా అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి నువ్వే రావాలి.. నువ్వే కావాలి జగన్ నినాదంతో గృహసారదులు వెళ్లేందుకు సమయాత్తం అవుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు సాధించి రాష్ట్రంలో మరోసారి వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి రానుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ కడప అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా అంజాద్ బాషా పోటీచేసి మరో సారి ఎంఎల్ఏ గా గెలుస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కే.వి సుబ్బయ్య, ఎల్లారెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి, వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన జెట్పీ చైర్మెన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డిమండలంలోని మాధవరం -1 గ్రామంలో మంగళవారం వైఎస్ఆర్సీపీ రైతు విభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి గృహప్రవేశం కార్యక్రమానికి జెట్పీ ఛైర్మెన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కే.వి సుబ్బయ్య, ఎల్లారెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి, వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, వైఎస్ఆర్సీపీ మైనారిటీ నాయకులు వలీచాన్, వెంకటరామిరెడ్డి, ఎంపిటిసి సభ్యులు లక్ష్మీరెడ్డి, రావుల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అట్లూరు పోలీసుస్టేషన్‌లో వేధిస్తున్న సిబ్బంది కొరత
పోలీసుశాఖలో పనిభారం- కేసుల దర్యాప్తుపై ప్రభావం

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండల పరిధిలోని స్థానిక పోలీసుస్టేషన్‌లో సిబ్బంది కొరత గత రెండు సంవత్సరాల నుండి వేధిస్తోంది. డిసెంబర్ 29, 2022న ఇక్కడ పనిచేసిన ఎస్ఐ నాగచిరంజీవి బదిలీపై నంద్యాలకు వెళ్లడం జరిగింది. తదనంతరం అట్లూరు ఎస్ఐగా కేసి రాజు బాధ్యతలు చేపట్టిన 24 రోజులకే బదిలీపై చాపాడుకు వెళ్లడం జరిగింది. అనంతరం ఇన్‌ఛార్జి ఎస్ఐగా గోపవరం ఎస్ఐ చంద్రశేఖర్ వ్యవహ రించడం జరుగుతుంది. అయితే మండలంలో వివిధ సమస్యలపై పోలీసుస్టేషన్‌కు వచ్చే బాధితులకు సరైన సేవలు అందడం లేదని మండల ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి తరుణంలో జిల్లా ఉన్నతాధికారులు సత్వర చర్యలు తీసుకొని పూర్తిస్థాయిలో సిబ్బందిని అందుబాటులో తీసుకురావాలని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులకు సిబ్బందిని అందుబాటులో తీసుకురావాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ గత కొన్ని రోజులుగా అట్లూరు పోలీసుస్టేషన్‌లో పూర్తిస్థాయిలో సిబ్బంది కొరత ఉందని చెప్పడంలో సందేహం లేదు. అట్లూరు పోలీసుస్టేషన్‌లో ఒక ఎస్ఐ, ఇద్దరు ఏఎస్ఐలు, 5 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, మరో 18 మంది కానిస్టేబుళ్లు విధులు నిర్వహించాల్సి ఉంది. అయితే ముఖ్యంగా ఇక్కడ 8 మంది సిబ్బంది పనిచేస్తున్నట్లు ప్రస్తుతం ఒక ఏఎస్ఐ, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు పనిచేస్తూ కానిస్టేబుళ్ల కొరత వేధిస్తోంది. దీంతో ఉన్నవారిపై పనిభారం అధికమైంది. ఎస్కార్ట్, కోర్టు, బందోబస్తు, గస్తీ, నైట్‌బీట్‌లు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. సిబ్బంది తక్కువగా ఉండడంతో రాత్రి, పగలు తేడా లేకుండా విధులకు హాజరవుతూ క్రింది స్థాయి సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు.

నిఘాపై ప్రభావం

పోలీసుస్టేషన్‌లో రాత్రి సమయాల్లో సమస్యాత్మక ప్రాంతాలను బట్టి పోలీసులు బీట్‌లు వేయాల్సి ఉన్నా సిబ్బంది కొరత వేధిస్తోంది. ఈ నేపథ్యంలోరాత్రిపూట నేరాల నియంత్రణ కష్టతరంగా మారిందని చెప్పవచ్చు. కేసుల పురోగతికి సంబంధించి దర్యాప్తుపై సిబ్బంది ప్రభావం అధికంగానే ఉంది. పగలు విధులు నిర్వహించినా రాత్రి కొన్ని పరిస్థితుల్లో విధులు చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో సిబ్బంది ఒత్తిడికి గురవుతున్నారు. వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఒక కేసును ఛేదించాలంటే అనేక కోణాల్లో దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. ఇక్కడ సిబ్బందిని కేటాయించి సకాలంలో ఘటన స్థలానికి పంపించడం ప్రత్యక్ష సాక్షులను విచారించడంవంటివి చేయాల్సి ఉంటుంది. ఈ కేసుల దర్యాప్తు సాగుతుండగానే రోజువారీ కేసులు నేరాల దర్యాప్తు నిందితుల వివరాలు సేకరించడం వంటి పనులతో పోలీసులు సతమతమవుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. జిల్లా పోలీసు ఉన్నతాధికారి సిబ్బంది కొరతపై దృష్టి సారించి నియామకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు, నాయకులు సదరు విషయాన్ని మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య, కడప ఎంపీ అవినాష్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.

చిరుధాన్యాల సాగు..వినియోగం పెరగాలి

విశాలాంధ్ర-పీలేరు : అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా మంగళవారం పీలేరు మండలంలోని వేపులపై గ్రామపంచాయతీలో కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి పాండురంగ మాట్లాడుతూ చిరుధాన్యాలలో ఉన్నటువంటి పోషక విలువల గురించి వివరించి ఆహారంలో చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు డాక్టర్ జ్యోతి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త మాట్లాడుతూ వివిధ చిరుధాన్ అన్న ఇలాంటి కుర్ర రాగులు సజ్జలు విలువ ఆధారిత ఉత్పత్తులు ఏ విధంగా తయారు చేసుకోవచ్చని విపులంగా వివరించారు డాక్టర్ కె పేరు సాహెబ్ మాట్లాడుతూ వనరులు అవసరమైనటువంటి రాగులు కొర్రలు రైతులు మేరకైనా పండించాలని సూచించారు కె మాధురి విస్తరణ శాస్త్రవేత్త మాట్లాడుతూ చిరుధాన్యాల ఉత్పత్తిలో మన దేశం రెండో స్థానంలో ఉందని తెలిపారు కెవికె కలికిరి వారు ఈ అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంలో భాగంగా అనేక క్షేత్ర ప్రదర్శనలు అవగాహన కార్యక్రమాలు చేపడుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి రాగి మరియు కొర్రలతో వండిన విలువ ఆధారిత ఉత్పత్తులను ఇచ్చారు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఏ శ్రీనివాసులు కే నవీన గ్రామ వ్యవసాయ సహాయక అధికారి వి మాధురి పంచాయతీ సెక్రెటరీ జ్ఞాన శేఖర్ రైతులు విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న పాల వెల్లవ ద్వారా పాడి రైతులకు మేలు

విశాలాంధ్ర-గాలివీడు: పాల వెల్లువ ద్వారా ప్రభుత్వం పాడి రైతులకు చేయూతనందిస్తుందని ఎంపీడీఓ శేఖర్ నాయక్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన జగనన్న పాలవెల్లువ ఆముల్ పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు, పర్యవేక్షణ మొదలైనటువంటి వాటిపై ఎంపీడీఓ శేఖర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన పంచాయతీ కార్యదర్శులు, ఆర్బికే కేంద్రాల సహాయకులు,సచివాలయాల సిబ్బంది కి ఆముల్ సంస్థ,కో అపరేటివ్ సంస్థ ప్రతినిధులు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీఓ శేఖర్ నాయక్ మాట్లాడుతూ మండలంలో 13 ఆర్బికే కేంద్రాల పరిధిలో 27 పాల సేకరణ కేంద్రాలు ఆయా గ్రామాల్లో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయిని వీటి పర్యవేక్షణ కు ఆయా గ్రామాల పంచాయతీ సెక్రెటరీ లు,అసిస్టెంట్ సెక్రెటరీ లను ఎంపిక చేస్తూ ఒక్కో పాల సేకరణ కేంద్రం పరిధిలో 9 మంది ని ఎంపిక చేయడం జరిగిందన్నారు.పాలవెల్లువ పాల సేకరణ కేంద్రాలను ఆయా సచివాలయ పరిధిలో పంచాయతీ కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, డిజిటల్ సహాయకుల పర్యవేక్షణ వుండాలన్నారు.ఈకార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటరీ లు,ఆముల్ సంస్థ ప్రతినిధులు, కో అపరేటివ్ సంస్థ సభ్యులు సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగన్నని పరామర్శించిన సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రామాపురం : మండలం రాచపల్లెలో నాగన్న అనారోగ్యంతో ఉన్న విషయం తెలిసి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు మంగళవారం సాయంత్రం రాచపల్లెలోని నాగన్న స్వగృహంలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు యోగక్షేమలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం నాగన్న త్వరగా కోలుకోవాలని సుగవాసి ప్రసాద్ బాబు ఆకాంక్షించారు.

పేకాట ఆడుతున్న 13 మంది అరెస్టు

విశాలాంధ్ర-పీలేరు: పేకాట ఆడుతున్న 13 మందిని అరెస్ట్ చేసి నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు కలికిరి ఎస్సై లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు స్థానిక మండలము, మొరంక్రిందపల్లి పంచాయతీ, నాయనిచెరువుపల్లి గ్రామానికి దక్షిణము వైపున గల చెరువు వద్ద వద్ద పేకాట ఆడుతున్న కలికిరి మరియు పీలేరు మండలాలకు చెందిన 13 మందిని వాయల్పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ .సురేష్ ఆధ్వర్యములో కలికిరి ఎస్సై సీ .లోకేశ్ రెడ్డి, ఏ ఎస్ ఐ మధుసూదనాచారి, సిబ్బందితో కలిసి దాడి చేసి అరెస్టు చేసి, వారి వద్ద నుండి 52 పేక ముక్కలు, నగదు రూ.20,110 లను స్వాదీనము చేసుకొన్నట్లు కలికిరి పోలీస్ స్టేషన్ ఎస్సై .లోకేశ్ రెడ్డి తెలిపారు. ఈ దాడిలో కలికిరి పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ .మధుసూదనాచారి, మాబు సాహెబ్,హెడ్ కానిస్టేబుల్ లు రాజేంద్ర, మనోహర,సిబ్బంది రామంజులు, సతీష్, సిద్దు, నాగభూషణ్, హెూమ్ గార్డులు కిరణ్, రామంజులు పాల్గొన్నట్లు కలికిరి ఎస్ ఐ సీ .లోకేశ్ రెడ్డి తెలిపారు.

సైకిల్ తొక్కండి.. ఆరోగ్యంగా ఉండండి: హెచ్ఎం

విశాలాంథ-పీలేరు: మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖధికారి ఆదేశం మేరకు రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ ఆధ్వర్యంలో అయుష్మాన్ భారత్ కింద హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ నందు ప్రీవెంటివ్ అండ్ ప్రమోటివ్ ఆరోగ్య సేవలు (శారీరక మరియు మానసిక ఆరోగ్యం)అవగాహనా కోసం మంగళవారం సైకిల్ ఫార్ హెల్త్ అనే నినాదం తో సైకిల్ ర్యాలీ ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగనాథ్ రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశారీరక శ్రమ లోపించడం వలన, ఉభాకాయం, మధుమెహం, అధిక రక్త పోటు, క్యాన్సర్, ఒత్తిడి,నిద్ర లేమి లాంటి వ్యాధులు కు గురి అవడం జరుగుతుంది. తద్వారా చిన్న వయసులో నే గుండె జబ్బులు, గుండెపోటు, కాన్సర్ కు గురి అయి పిన్న వయస్సు లోనే మరణాలు కూడ సంభవిస్తున్నవి. ప్రతి ఒక్కరు ప్రతి రోజు కనీసం 30 నుంచి 45 నిముషాలు శారీరక వ్యాయామం చేయడం వలన శరీర బరువు కంట్రోల్ లో ఉండి అధిక రక్త పోటు, షుగర్,క్యాన్సర్ లాంటి వ్యాధులు రాకుండా, ఒత్తిడి తగ్గించుకోవచ్చు, మంచి నిద్ర ను, మానసిక ఉల్లాసంగా ఉండవచ్చు, మోటర్ వాహనాలు బదులు సైకిల్ ను వాడడం వాతావరణం కూడా కాలుష్యం కాకుండా కాపాడుకుందాం. ఈ కార్యక్రమం లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎర్రయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ఉష, కిరణ్ కిరణ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ ఉషారాణి, పర్యవేక్షకులు విజయలక్ష్మి, మోహన్, పవనకుమార్, ఎం.ఎల్.హెచ్.పి, సి.హెచ్.ఓ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు: తహశీల్దారు

విశాలాంధ్ర-చిట్వేలి : చిట్వేలి మండల కేంద్రంలోని తాసిల్దార్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతటి వారైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని చిట్వేలి మండల రెవెన్యూ అధికారి మురళీకృష్ణ హెచ్చరించారు. మంగళవారం రోజున రాజుకుంట పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతం సమీపంలో ఆక్రమించి చదును చేసి కంచె ఏర్పాటు చేసుకున్న భూములను తహసిల్దార్ పరిశీలించి కంచెను తొలగించారు. ప్రసాద్, ఆదినారాయణ అనే వ్యక్తులు రెవెన్యూ పొలమే కాకుండా అటవీ ప్రాంతంలోకి కూడా చొచ్చుకొని పోయి చదును చేశారని ఆయన తెలిపారు. వారంలో ఒకరోజు ప్రతి గ్రామంలో పర్యటించి ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లయితే వాటిని చూసి స్వాధీనం చేసుకొని ఆక్రమించిన వారిపై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ మురళీకృష్ణ హెచ్చరించారు.

24 గంటల్లో మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర-గాలివీడు: మిస్సింగ్ కేసులో భాగంగా 24 గంటల్లో కేసును ఛేదించి యువతిని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై వెంకట శివ కుమార్ తెలిపారు.ఎస్సై కథనం మేరకు మండలంలోని గోరాన్ చెరువు గ్రామానికి చెందిన కొమ్మది పల్లవి సోమవారం ఇంటి నుంచి తల్లిదండ్రులకు చెప్పకుండా వెళ్ళిపోయింది.యువతి పల్లవి గోరాన్ చెరువు గ్రామంలోని పెద్దపల్లిలో గల స్కూల్ నందు ఎనిమిదో తరగతి చదువుతున్న ఈమెకు చదువుపై ఇష్టం లేక పోవడంతో తల్లిదండ్రులు బలవంతం మీద స్కూలుకు పంపిస్తున్నారని ఇంటి నుంచి వెళ్లిపోయిందన్నారు. ఇదే విషయంపై తల్లిదండ్రులు పిర్యాదు మేరకు గాలివీడు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి 24 గంటలలో ఛేదించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు పోలీసులు స్పష్టం చేశారు.

వేరుశెనగ పంటను పరిశీలించిన ఏడిఏ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లె మండల పరిధిలోని గురిగింజ కుంట గ్రామం లో రైతులు రబీలో సాగు చేసినవేరుశనగ పంటను వ్యవసాయ కమిషనర్ కార్యాలయం ఏడి ఏ టి చంద్ర పూర్ణేశ్వరరావు మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు క్షేత్ర స్థాయిలో రైతులతో మాట్లాడుతూ పంట నమోదు ప్రాముఖ్యతను వివరించారు పంట నమోదు చేసుకోవడం వలన రైతులకు పిఎం కిసాన్, రైతు భరోసా, మద్దతు ధర 0 వడ్డీ ,పంట రుణాలు, క్రాప్ ఇన్సూరెన్స్ నష్టపరిహారం వర్తిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామాంజనేయులు రెడ్డి, ఏఎస్ఓ కేశవులు , వ్యవసాయ విస్తరణ అధికారి రెడ్డి వెంకటరమణ, గ్రామ రైతులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు .

బాల కార్మికులు పాఠశాలలకు వెళ్లాలి

విశాలాంధ్ర-చిన్నమండెం: మండల కేంద్రంలోని ఆపరేషన్ స్వేచ్ఛ అనే కార్యక్రమంలో భాగంగా వివిధ చోట్ల బాల కార్మికులు పనులు చేస్తున్నారన్న సమాచారం రావడంతో ఆయా ప్రాంతాలలో తమ సిబ్బందితో కలిసి ముగ్గురు బాల కార్మికుల ను గుర్తిం చడం జరిగింది వెంటనే తల్లిదండ్రు లను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు మండల కేంద్రంలో దుకాణాలు, పులంగళ్ళు , ఇటుకలు బట్టీలు, టీ స్టాళ్లు మరియు షాపులలో బాల కార్మికుల ను నియమించుకున్న యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం పాఠశాలలకు పంపించి తమ పిల్లల భవితకు బాటలు వారి తల్లిదండ్రులకు ఎస్ఐ సూచించారు హెడ్ కానిస్టేబుల్ ఓబులేసు, కానిస్టేబుల్ దామోదర, సిబ్బంది పాల్గొన్నారు.